ఈనాడు
మహబూబాబాద్

గురువారం 31 ఆగస్టు 2017 | 16 పేజీలు



ఉలిక్కిపడిన ఓరుగల్లు!

డ్రగ్స్‌తో దొరికిన నిట్ విద్యార్థులు

అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ విభాగం

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే: వరంగల్ మహా నగరం బుధవారం ఉలిక్కిపడింది.. ఇప్పటి వరకు హైదరాబాద్, ముంబయి, గోవా లాంటి ప్రాంతాలకే పరిమితమైన డ్రగ్స్ వ్యవహారం ఓరుగల్లుకూ పాకింది.. జాతీయ సాంకేతిక విద్యా సంస్థ సమీపంలో ఇద్దరు విద్యార్థులు బుధవారం డ్రగ్స్‌తో దొరకడం సంచలనం రేకెత్తించింది. నిట్‌లో బీటెక్ చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో డ్రగ్స్ కొనుగోలు చేసి ఎక్సైజ్ శాఖ టాస్క్‌ఫోర్స్ విభాగం అధికారులకు చిక్కడంతో అందరూ విస్తుపోయారు. ఈ సంఘటనతో ఇంకా ఎంత మందికి మిగతా 2లో...

వైకుంఠధామాలకు గ్రహణం..!

జిల్లాలో 57 గ్రామాలు ఎంపిక

ప్రారంభం కాని పనులు

ఈ చిత్రంలో పాడిగేదెలు మేస్తున్న స్థలం కురవి మండలం బలపాలలోనిది. ఇక్కడ వైకుంఠ ధామం(శ్మశాన వాటిక) నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయి. 20 రోజుల కిందట పిచ్చి మొక్కలను తొలగించి చదును చేశారు. అయినా పనులు ప్రారంభించలేదు. మళ్లీ ఆ ప్రదేశం చిత్తడిగా మారుతోంది. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.



మహబూబాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో కొందరు పొలాల్లో, పొలిమేరల్లో ఆఖరి మజిలీని పూర్తి చేస్తున్నారు. మరి కొందరు వాగు పరివాహక ప్రాంతాల్లో చివరి తంతు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలు పూర్తయ్యాక స్నానాలు చేయడానికి మహిళలు చాలా ఇబ్బందులు మిగతా 2లో...



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఇదేం పనితీరు...

ముఖ్యమంత్రి చెప్పినా ముందుకు కదలరా

తప్పుడు లెక్కలిస్తే ఉద్యోగాలు పోతాయ్

సమీక్ష సమావేశంలో ఇంజినీర్లపై కడియం ఆగ్రహం

మిషన్ భగీరథ పనులపై ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి

ఈనాడు, వరంగల్, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: 'ముఖ్యమంత్రి ఆదేశించినా మీరు ముందుకు కదలరా? ఇలాగైతే మిషన్ భగీరథ పనులు ఎన్నటికి పూర్తవుతాయి? మాకు అవగాహన లేదని తప్పుడు లెక్కలు చెబితే ఉద్యోగాలు పోతాయ్' అంటూ ఉప ముఖ్యమంత్రి కడియం ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని నందన గార్డెన్‌లో మిషన్ భగీరథ, చేపల పంపిణీ, రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై ఆయన సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

లోతుగా సమీక్ష: మిషన్ భగీరథకు సంబంధించిన ప్రతి అంశంపై కడియం లోతుగా చర్చించారు. అన్ని సెగ్మెంట్ల గణాంకాలను దగ్గరపెట్టుకొని ఒక్కో దానిపై ఇంజినీర్లను వివరణ కోరారు. గత రెండు సమీక్షల వివరాలను క్రోడీకరించిన శ్రీహరి తాజా సమాచారాన్ని అధికారుల నుంచి రాబట్టే మిగతా 2లో...

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

వివరాలు 7లో..

అడుగేయండి

మధ్యపేజీల్లో

బాలుడి వైద్య ఖర్చులకు

రూ. 80 వేల చెక్కు అందజేత

వివరాలు 10లో..

వైకుంఠధామాలకు గ్రహణం..!

(మొదటిపేజీ తరువాయి) ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాలు తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావించాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెల్లో వైకుంఠధామాలు నిర్మించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగానే జిల్లాలో 57 శ్మశానవాటికలు మంజూరయ్యాయి. పనుల నిర్వహణకు గ్రామ పంచాయతీల తీర్మానాలు పూర్తి చేశారు. అయినా సర్పంచులు ఇంత వరకు ఈ పనులపై శ్రద్ధ చూపడం లేదు.

వసతులు ఇలా...: ఒక్కో నిర్మాణానికి రూ. 9.50 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఖర్చు చేసుకొనే అవకాశం ఉందని ఉపాధి హామీ అధికారి ఒకరు చెప్పారు. సుమారు 10 గుంటల స్థలంలో కంచె నిర్మాణం చేపడతారు. గొట్టపు బావి సౌకర్యం కల్పిస్తారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా స్నానపు గదులు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకోవడానికి గదులను నిర్మిస్తారు. మృతదేహాన్ని దహనం చేయడానికి గద్దెలను కడతారు. కార్యాలయాన్నీ నిర్మిస్తారు.

ఎప్పుడు మొదలవుతాయో..!: జిల్లాలో 47 గ్రామాల్లో శ్మశానవాటికల నిర్మాణ పనులు ప్రారంభించడానికి అన్నీ సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించారు. నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. పనుల విషయంలో సర్పంచులు, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తుండటంతో జాప్యం జరుగుతోంది. ఫలితంగా ఒక్క చోటా ప్రారంభానికి నోచుకోలేదు.

మండలాల వారీగా కేటాయింపు ఇలా..

బయ్యారం: 5, గార్ల :1, గూడూరు: 10, కేసముద్రం: 4, కురవి: 6, మహబూబాబాద్: 11, మరిపెడ: 6, నెల్లికుదురు: 4, తొర్రూరు: 0

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

-వై.వి.గణేశ్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి, మహబూబాబాద్

శ్మశాన వాటికల నిర్మాణ పనులకు ఎంపికైన గ్రామాల్లో త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. మెరుగైన శ్మశానవాటికలను నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

ఉలిక్కిపడిన ఓరుగల్లు!

(మొదటిపేజీ తరువాయి)

సంబంధం ఉందనేది పూర్తిస్థాయి దర్యాప్తులో తెలిసే అవకాశం ఉంది.

రవాణా జరిగింది ఇలా...: హైదరాబాద్ కొత్తపేటలో ఉన్న ఇంటి చిరునామాకు డ్రగ్స్‌ను డార్క్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా బుక్‌చేసుకొని అక్కడి నుంచి ఇతర నగరాలకు రవాణా చేస్తున్నట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు సమాచారం అందుకున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివేక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు వరంగల్‌కు వచ్చి స్థానిక ఎక్సైజ్ అధికారులతో కలిసి నిట్ క్యాంపస్ బయట తనిఖీలు చేశారు. ఇద్దరు వ్యక్తుల వద్ద ఎల్ఎస్‌డీ (లిసర్జిక్ యాసిడ్ డెథిలిమైడ్) స్ట్రిప్స్ దొరికాయి. వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయడంతో నిట్‌లో ఆఖరి సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న ఎల్లె రమేష్, గుర్రం ద్విజిలుగా తేలింది. ఆన్‌లైన్‌లో డ్రగ్స్ ఆర్డర్ చేసి వాటిని అమ్ముతున్నట్లు అంగీకరించారు. ఏడుగురు సభ్యులు బృందంగా ఏర్పడి రవాణాకు పాల్పడుతున్నట్లు చెప్పారు. తాము వన్ కే వసతిగృహంలో ఉంటున్నట్లు వివరించారు. అధికారులు అక్కడికి వెళ్లి విద్యార్థుల గదులు తనిఖీ చేసి ల్యాప్‌టాప్, రెండు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

తొలి కేసు ! : ఇప్పటి వరకు నగరంలో డ్రగ్స్ వాడడంపైన గానీ, రవాణా చేయడంపైన గానీ ఒక్క కేసు నమోదు కాలేదని ఇది తొలిదని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇటీవల అర్బన్ జిల్లాను వందశాతం గుడుంబా రహితంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏకంగా డ్రగ్స్ రవాణా చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులు దొరకడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా విద్యార్థులపై కదలికలపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నం చేశారు. గతంలో చెప్పినవే మళ్లీ వల్లెవేసిన వారిపై అసహనం వ్యక్తంచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జనవరి ఒకటి నుంచి అయిదు సెగ్మెంట్ల ద్వారా తాగు నీరు అందించడానికి సర్వసన్నద్ధం కావాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చేపట్టిన ఈ పథకంపై అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇక నుంచి ప్రతి నెలా సమీక్ష జరుపుతానని, కలెక్టర్లు ప్రతి వారం పనులను పరిశీలించి వివరాలు తీసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు పక్షం రోజులకోసారి ఇంజినీర్లతో మాట్లాడుతూ పనులను వేగవంతం చేసేలా చొరవ చూపాలని కడియం కోరారు. పనులు గడువులోపు పూర్తయితే ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు సన్మానం చేస్తానని చెప్పారు.

అధికారుల తడబాటు

ఉప ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు తడబడ్డారు. మిషన్ భగీరథ పైపులైన్ల నిర్మాణాలు ప్రదేశాల్లో ఎక్కడెక్కడ రైల్వే క్రాసింగ్‌లు ఉన్నాయని, జాతీయ రహదారులు ఎక్కడ అడ్డొస్తున్నాయని, సాగునీటి కాలువలు (కెనాల్) ఎన్ని ఉన్నాయని, వాటికి పరిపాలనా పరమైన అనుమతులు వచ్చాయా అంటూ ఇంజినీర్లను ప్రశ్నించారు. అరకొర సమాధానం చెప్పడంతో ఆగ్రహించారు. పైపుల తయారీ, అమరికపై సమగ్ర వివరాలు కోరారు. రోజుకు ఎన్ని మీటర్ల పైపులు ఉత్పత్తి అవుతాయి? ఎన్నింటిని వేయగలం? ఉన్న నాలుగు మాసాల్లో ఏ మేర పూర్తి చేయగలరు? అని అడిగారు. చాలా మంది తడబడ్డారు. దీంతో డిప్యూటీ సీఎం చేతివేళ్లపై లెక్కలేస్తూ మీరు చెబుతున్న గణాంకాల ప్రకారం పనులు పూర్తవ్వడం అసాధ్యంగా కనిపిస్తోందని, అలాంటప్పుడు జనవరి ఒకటిన నీరు ఎలా అందివ్వగలమని, దీనికి పరిష్కారం సూచించాలని ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను కోరారు. నియోజకవర్గాల వారీగా ఆయా ఎమ్మెల్యేలతో కడియం మాట్లాడించారు.

చేపపిల్లలు ఉన్నాయా?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 50 శాతం పైగా అన్ని ముఖ్య చెరువుల్లో సెప్టెంబరు మూడు నుంచి పదో తేదీ వరకు చేప పిల్లల పంపిణీ, నీటిలో వదలే ప్రక్రియ పూర్తవ్వాలని, కలెక్టర్లు చొరవచూపాలని శ్రీహరి ఆదేశించారు. జిల్లాల వారీగా జలాశయాల పరిస్థితిపై లోతైన చర్చ జరిపారు. గ్రామస్థాయిలో సర్పంచుల చేతుల మీదుగా చేప పిల్లల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు.

అన్ని స్థాయిల్లో రైతు కమిటీల ఏర్పాటు

ప్రభుత్వం రైతులకు ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తోందని, అందుకే కేసీఆర్ రైతు సమన్వయ కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి, లబ్ధి చేకూర్చాలని చూస్తున్నారని శ్రీహరి అన్నారు. వరంగల్ అయిదు జిల్లాల్లో సెప్టెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి, 10 నుంచి 14 వరకు వారికి అవగాహన సదస్సులను నిర్వహించాలని చెప్పారు. నోడల్ ఆఫీసర్లుగా కలెక్టర్లు వ్యవహరించాలని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

ఇదేం పనితీరు...



మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్



మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్‌రావు

ప్రత్యేకంగా దృష్టిసారిస్తా

సమావేశానికి హాజరైన ఇంజినీర్ ఇన్ చీఫ్ సురేందర్‌రెడ్డి మిషన్ భగీరథ పనుల్లో జరుగుతున్న జాప్యంపై మాట్లాడుతూ.. తాను ప్రత్యేక దృష్టిసారించి, పనుల్లో వేగం పెంచేలా కృషి చేస్తానని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి జాప్యానికి కారణాలను అన్వేషించి పరిష్కారం చూపేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అధికారులు, గుత్తేదారులను సమన్వయం చేసి, గడువులోగా పనులు జరిగేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధులు ఏమన్నారంటే?

మిషన్ భగీరథ పైపులైన్ల నిర్మాణంలో భాగంగా వేస్తున్న ఆప్టికల్ ఫైబర్ లైన్ నిర్మాణంలో పలు లోపాలు ఉన్నాయని, ఈ సమస్యను అధిగమించడానికి బీఎస్ఎన్ఎల్, ఆర్అండ్‌బీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ సూచించారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి అందాల్సిన భగీరథ పైపులైన్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మిషన్ భగీరథ పనులు నిర్దేశిత సమయంలో పూర్తవుతాయనే నమ్మకం తనకు లేదంటూ మహబూబాబాద్ శాసనసభ్యుడు శంకర్‌నాయక్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ శాసనసభ్యుడు రాజయ్య మాట్లాడుతూ తాటికొండ, నారాయణగిరి వద్ద నల్లాలు ఇంటి బయటే ఏర్పాటు చేస్తున్నారని, ఇలా కాకుండా ఆవరణలో చేయాలని కోరారు.

ఎర్రబెల్లి దయాకర్ మాట్లాడుతూ... మిషన్ పనులు మొదట్లో బాగా జరిగాయని ఇప్పుడు అలా జరగడం లేదని అన్నారు. పనివాళ్ల సంఖ్యను పెంచి వేగం పెరిగేలా చూడాలన్నారు.

ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దళిత వాడల పనుల్ని పక్కనబెట్టి ఇతర ఆవాసాలపై శ్రద్ధ చూపుతున్నారని, ముఖ్యమంత్రి దళితవాడలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నారని, గజ్వేల్ తరహాలో పనులు పూర్తి చేయాలన్నారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ... నగరంలో అధికారులు నేరుగా పైపులైన్ పనులు చేపట్టడం పలుచోట్ల వివాదాస్పదంగా మారిందని, వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాల, నిట్ ప్రాంగణంలో పైపుల అమరికపై తలెత్తిన వివాదాలను తాము పరిష్కరించేందుకు సిద్ధమని అందుకు అధికారులు చొరవచూపాలని అన్నారు. నాసిరకం, అసంపూర్తి పనులు చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు.

తూర్పు ఎమ్మెల్యే సురేఖ మాట్లాడుతూ... నగరంలో రహదారి నిర్మించగానే పైపులైన్ల కోసం తవ్వకాలు జరుగుతున్నాయని, అలాకాకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పురాతన పైపులైన్ల స్థానంలో పెద్ద పైపులను వేయాలని సూచించారు.

పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ... చలివాగు ప్రాజెక్టు 2011 పూర్తయినా ఇప్పటి వరకు పరకాల పట్టణానికి నీరు అందించలేకపోయామని, ఇది అధికారుల వైఫల్యమేనని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భగీరథ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ... తమ వద్ద 22 వాటర్ ట్యాంకులు అవసరం ఉందని, పాత ట్యాంకులను తొలగించి కొత్తవి నిర్మించాలని అన్నారు. చేర్యాల, బచ్చన్నపేట, నర్మాయిపల్లి, బైరాన్‌పల్లి తదితర ప్రాంతాల్లో పనుల్లో వేగం పెంచాలన్నారు.

హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ మాట్లాడుతూ తన నియోజకర్గంలో మిషన్ పనులు ఆలస్యంగా మొదలయ్యాయని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మ, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కలెక్టర్లు ఆమ్రపాలి, ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రీతిమీన, మురళి, శ్రీదేవసేన, నగర పురపాలక కమిషనర్ శ్రుతిఓజా, వ్యవసాయ అధికారులు ఉష, అనూరాధ, చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో ఉత్సాహంగా కలెక్టర్లు



హాజరైన అధికారులు

విద్యార్థినికి వేధింపులు

ఈనాడు, హైదరాబాద్: ముందు స్నేహం చేసి.. తర్వాత నిర్లక్ష్యం చేసిందనే అక్కసుతో ఓయూ పీజీ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడిన తోటి విద్యార్థిని నగర సీసీఎస్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సీసీఎస్ డీసీపీ అవినాష్ మహంతి తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన విద్యార్థిని(21) ఓయూలో ఎమ్మెస్సీ జియోఫిజిక్స్ రెండో సంవత్సరం చదువుతోంది. వరంగల్ జిల్లా తొర్రూరు మండలం పతేపురానికి చెందిన నరేష్(25) ఓయూ హాస్టల్‌లో ఉంటూ ఆమెతోపాటే చదువుతున్నాడు. 2016 నుంచి పరిచయం పెంచుకున్న నరేష్ ఉపకార వేతనానికి దరఖాస్తు చేసే నెపంతో బాధితురాలి మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకున్నాడు. అనంతరం కొంతకాలానికి అతడి వైఖరి నచ్చకపోవడంతో విద్యార్థిని గత జూన్ నుంచి అతడిని దూరం పెడుతూ వచ్చింది. చరవాణి నంబరును మార్చేసింది. దీంతో అక్కసు పెంచుకున్న నరేష్ ఫేస్‌బుక్‌లో వేధింపులకు ఉపక్రమించాడు. ఆమె స్నేహితురాళ్లకు బాధితురాలి గురించి అసభ్యకర సందేశాలు పంపించడం ఆరంభించాడు. పద్ధతి మార్చుకోవాలని బాధితురాలు హెచ్చరించింది. నరేష్ వైఖరి మారకపోవడంతో షీ బృందానికి ఫిర్యాదు చేసింది.



అటవీ X రెవెన్యూ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగపేట మండలం గంపోనిగూడెం గ్రామ శివారులో 107, 108, 125 సర్వే నంబర్లలో రైతులు సుమారు 63 ఏళ్లుగా కాస్తులో ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. కొంత కాలంగా అటవీ శాఖ అధికారులు ఆ భూములు తమవని, సాగు చేసుకోవద్దంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు రంగప్రవేశం చేసి.. ఈ భూమితో అటవీ శాఖకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయినా అటవీశాఖ మాత్రం తమదేనంటుంది. రెండు శాఖలు కలిసి ఉమ్మడి సర్వే చేశాయి.. ఇంత వరకు ఆ భూమి ఎవరిదనేది ఇంకా తేల్చలేదు.

.. ఏటూరునాగారంలోని II సర్వే నెంబర్‌లో బైనంబర్లతో పలువురు రైతులు కాస్తులో ఉండగా.. వారికి రైతులకు ప్రభుత్వం అసైన్ చేసి హక్కులు కల్పించింది. కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్నారు. వరదలకు దయ్యాలవాగు పొంగడంతో భూముల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ అనుమతితో రైతులు ఇసుక మేటలను తొలగిస్తున్న క్రమంలో అటవీ శాఖ వారు వచ్చి అడ్డుకున్నారు. ఆ భూమి తమదని అభ్యంతరం చెప్పారు. ఈ సమస్య ఇంకా కొలిక్కి రాలేదు.

వరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లిలో 168 సర్వేనెంబర్‌లోని 1,101 ఎకరాల భూమిపై అటవీశాఖ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదం కొనసాగుతుంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ఈ సమస్య కొలిక్కిరాలేదు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్, ఆర్డీవోలు, అటవీశాఖ డీఎఫ్‌వో స్థాయి అధికారులు పలుమార్లు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించినా సమస్యను పరిష్కరించలేకపోయారు. ఈ భూమిలో సాగు చేసుకుంటున్న రైతులపై అటవీశాఖ అధికారులు కేసులు పెడుతున్నారు.

పరిశీలన

న్యూస్‌టుడే, ములుగు, ఏటూరునాగారం

ఇలాంటి భూ వివాదాలకు తెర ఎప్పుడనేది అంతు చిక్కని సమస్యగా మారింది. ఏటా వర్షాకాలంలో ఈ సమస్య తెరపైకి వస్తుంది. తాము సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు దాడులు చేసి పంటలను ధ్వంసం చేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు.. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. కొన్నేళ్లుగా ఈ సమస్య రగులుతూనే ఉంది. అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న స్థలాలను రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తించి పట్టాలు ఇవ్వడం.. వాటిల్లో రైతులు పంటల సాగు చేయడం.. ఆ తర్వాత అటవీ శాఖ అధికారులు వచ్చి పంటలను ధ్వంసం చేయడం పరిపాటిగా మారింది. రైతులకు అన్యాయం చేస్తున్నారంటూ ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్నాయి..

4,741 ఎకరాల్లో సమస్య

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న కొన్ని మండలాల్లో అటవీ, రెవెన్యూ శాఖల మధ్య లొల్లి జరుగుతోంది. సుమారు 4,741 ఎకరాల భూమి వివాదంలో ఉంది. ఏటూరునాగారం మండలం షాపల్లిలోని 52 సర్వే నెంబరులలో 123 ఎకరాలు, మంగపేట మండలం చుంచుపల్లిలోని కంపార్ట్‌మెంటు 7060లో 9.82, గోవిందరావుపేట మండలం లక్నవరం ప్రాంతంలో 608/1, 609/1 సర్వే నెంబరులో 179, ములుగు మండలం జాకారం, అబ్బాపురం గ్రామాల పరిధిలో 53, 67, 77, 193 సర్వే నెంబర్లలో 1172, వెంకటాపూర్ మండలం వెంకటాపూర్, పాలంపేట, నర్సాపురం గ్రామాల పరధిలో 368 సర్వే నెంబరులో 323.32, 540 సర్వేలో 126.01 ఎకరాలు, 287, 288, 289, 290, 291, 292 సర్వే నెంబర్లలో 39.04, 958 సర్వేనెంబరులో 876.29, 990 సర్వే నెంబరులో 1172.01, 1098 సర్వే నెంబరులో 420.2 ఎకరాలు వివాదంలో ఉన్నాయి. వీటితో మరికొన్ని చోట్ల భూములు మావే అంటూ అటు రెవెన్యూ, ఇటు అటవీ శాఖలు చెబుతున్నాయి.

ఉమ్మడి సర్వే హుళక్కేనా

వివాదంలో ఉన్న భూములకు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా రెండు శాఖల అధికారులు ఉమ్మడిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఇంత వరకు పూర్తి స్థాయిలో సమస్య కొలిక్కి రాలేదు. వివాదాస్పద భూములకు సంబంధించి క్షేత్ర స్థాయిలో వెళ్లి ఉమ్మడిగా సర్వే నిర్వహించాలని నిర్ణయించిన సందర్భాలు కోకొల్లలు. ఉమ్మడి సర్వేకు సంబంధించి మండల స్థాయి అధికారులు గ్రామాల వారీగా తేదీలు ఖరారు చేసుకొని తహసీల్దారు, అటవీ శాఖ రేంజి అధికారి పర్యవేక్షణలో సర్వేయర్లు, జీపీఎస్‌ల సహాయంతో సర్వే నిర్వహించాల్సి ఉంది. కానీ తేదీలు ఖరారు చేసుకునే వరకే పరిమితం అవుతున్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే చేసిన సందర్భాలు తక్కువ. అధికారుల మధ్య సమన్వయం కొరవడి నిర్దేశించిన తేదీల్లో ఉమ్మడి సర్వే జరగడం లేదు. సమన్వయం కుదిరి ఉమ్మడి సర్వే నిర్వహించిన వాటికి సంబంధించి నివేదిక తయారీలో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. ములుగు మంలం అబ్బాపురం, జాకారం గ్రామాల పరిధిలో 1592 ఎకరాల భూమి వివాదంలో ఉండగా.. ఇంత వరకు పూర్తిస్థాయిలో ఉమ్మడి సర్వే జరగలేదు. కొన్ని చోట్ల సర్వే జరిపినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. ఇన్నేళ్లుగా సమీక్షలు, ఉమ్మడి సర్వేలు నిర్వహిస్తున్నప్పటికీ అటవీ భూమి ఎంత, రెవెన్యూ భూమి ఎంత అనేది తేల్చలేకపోయారు. అటవీశాఖ అధికారుల దాడులు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి.

పట్టా ఉన్నా అభ్యంతరం చెబుతున్నారు

– రాజమౌళి, మాజీ సైనికుడు



మాజీ సైనికుడిగా వ్యవసాయ భూమి కేటాయించాలని రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా. నా దరఖాస్తును పరిశీలించిన అధికారులు 1996లో ములుగు మండలం జాకారం పరిసరాల్లో 5 ఎకరాలు ఇచ్చారు. రెవెన్యూ శాఖ ద్వారా పట్టా పొందాను. సాగు చేస్తున్నా.. గత కొంత కాలంగా అటవీశాఖ వారు ఆ భూమి తమదే అంటూ అభ్యంతరం చెబుతున్నారు.

ఉమ్మడి సర్వే కొనసాగుతుంది

– మహేందర్ రాజు, ఫారెస్టు డివిజనల్ అధికారి, ములుగు



వివాదం ఉన్న ప్రాంతాల్లో పరిష్కారం కోసం ఉమ్మడి సర్వే కొనసాగుతుంది. ఇంకా వాటికి సంబంధించిన నివేదికలు రావాల్సి ఉంది. తరచూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం. తహసీల్దార్లు, అటవీశాఖ రేంజి అధికారులు ఉమ్మడిగా వెళ్లి సర్వే నిర్వహించాలని సూచిస్తున్నాం.

సర్వేనెంబర్లకు హద్దులు నిర్ధారించాం

–ఎం. శ్రీనివాస్, తహసీల్దారు, ములుగు



ములుగు మండలంలో వివాదంలో ఉన్న కొన్ని సర్వేనెంబర్లకు ఉమ్మడి సర్వే ద్వారా హద్దులు పెట్టాం. ఇంకా కొంత నిర్ధారించాల్సి ఉంది. గట్టమ్మ గుడి దాటిన తర్వాత ఎడమ వైపు వివాదాస్పదంగా ఉన్న సుమారు వంద ఎకరాలకుపైగా భూమి రెవెన్యూ శాఖ పరిధిలోకి వచ్చినట్లు తేల్చాం. ఇంకా కొంత వివాదంలో ఉన్న భూమి హద్దులు తేల్చాల్సి ఉంది.



డోర్నకల్–న్యూస్‌టుడే

రైలు పట్టాలపై వాహనాల పరుగులు

రైలు పట్టాలేంటీ...వాటిపై వాహనాలు పరుగులు తీయడమేమిటని ఆశ్చర్యపోతున్నారు కదూ! మరేం లేదండి... సైనిక రైలు ఒకటి బుధవారం వివిధ రకాల వాహనాలు (రహదారులపై నడిచేవి)తో వెళుతుండగా, వీటిని ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. డోర్నకల్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో ఆగినప్పుడు 'న్యూస్‌టుడే' ఛాయాగ్రాహకం బంధించింది.

జాతీయ నైపుణ్య పరీక్షకు ఎంపిక



రాజోలు(కురవి), న్యూస్‌టుడే: భౌతికశాస్త్రంలో జాతీయ నైపుణ్య రాత పరీక్షకు కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీనాయక్ బుధవారం తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సూరం నవీన్ ఈ నెల 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాత పరీక్షలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి రాత పరీక్షకు వెళ్లనున్నారు. మహబూబాబాబాద్ డివిజన్ నుంచి ఒక్కడే ఎంపిక కావడంతో గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

తెరపై ఈనాడు

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ముకుంద-జయ జానకి నాయక, వెంకట్రామ- అర్జున్‌రెడ్డి, శ్రీనివాస్ -నేనే రాజు నేనే మంత్రి, లక్ష్మి- వివేకం

మహబూబాబాద్

మట్టి వినాయకుడి నిమజ్జనం

మానుకోట టౌన్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ మండలంలోని జమాండ్లపల్లి శివారు ముత్యాలమ్మగూడెం విద్యాభారతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టివిగ్రహాన్ని విద్యార్థులు నిమజ్జనం చేశారు. బుధవారం విద్యార్థులు నృత్యాలు చేస్తూ సమీపంలోని మున్నేరువాగులో నిమజ్జనం చేశారు.

భక్తులకు అన్నదానం

మహబూబాబాద్, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటేశ్వరబజార్‌లో శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి వేడుకల సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఛైర్‌పర్సన్ ఉమ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎర్రబెల్లిగూడెం(నెల్లికుదురు), న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఎర్రబెల్లిగూడెంలో బైండ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం తొర్రూరు ఏఎంసీ వైస్ ఛైర్మన్ జె.యాలాద్రి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అందని బిల్లులు..
లబ్ధిదారుల అవస్థలు

అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: నాడు అధికారులు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామాల్లో లబ్ధిదారులను ఉరుకులు పరుగులు పెట్టించారు.. మంచి ఆశయంతో ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములయ్యారు. ఎక్కువ మంది పేదలు అప్పులు చేసి నిర్మించుకున్నారు. ఇప్పటికీ బిల్లులు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెలలు గడుస్తున్నా లబ్ధిదారులు అవస్థలు పట్టించుకోవడం లేదు. బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోతున్నారు. స్వచ్ఛభారత్-స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇప్పటిదాకా 14,863 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటిదాకా 1392 మాత్రమే పూర్తయ్యాయి. అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి సమావేశాలు నిర్వహించారు. నిర్మాణం పూర్తయిన వెంటనే మొత్తం నగదు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి నిర్మాణాలు చేపట్టారు. నాడు లబ్ధిదారులకు అవగాహన కల్పించిన ముందున్న అధికారులు ప్రస్తుతం ఎవరూ స్పందించడం లేదు.

చెల్లింపుల్లో అధికారుల నిర్లక్ష్యం

మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి రూ.12 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. స్వచ్ఛభారత్ కింద నేరుగా ఎంపీడీవో ఖాతా నుంచి లబ్ధిదారుడికి విడతల వారీగా రూ.6వేలు, రూ.4,800, రూ.1,200 చెల్లిస్తారు. 14,863 మరుగుదొడ్లుకు 1,392 పూర్తి చేయగా 13,471 పురోగతిలో ఉన్నాయి. మహబూబాబాద్‌లో 2,832, నెల్లికుదురులో 2,090, కేసముద్రంలో 685, గూడూరులో 9,256 మంజూరయ్యాయి. బేతోలు, కంబాలపల్లి, మల్యాల, జంగిలిగొండ, మల్యాల, మాధవాపురం గ్రామాల్లో అసంపూర్తి నిలిచిపోయాయి. మరుగుదొడ్డి వాళ్ల ఇష్టానికి కాకుండా అధికారులు చెప్పిన విధంగా నిర్మించాలనే నిబంధన లబ్ధిదారులకు ఇబ్బందిగా మారింది. నాలుగు వైపులా కొత్తగా గోడలు నిర్మించాలి. మరుగుదొడ్డి మాత్రమే మూడు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు ఉండాలి. స్నానాల గదితో పాటుగా మరుగుదొడ్డి నిర్మించుకుంటే ఆరు అడుగుల పొడవు నాలుగు అడుగుల వెడల్పు ఉండాలి. పాతగోడను కలపకుండా నిర్మించుకోవాలి. ఆరుబయట స్థలం ఉన్నవారికి మాత్రమే ఇది సాధ్యమవుతుండటంతో చాలావరకు ఇంటి స్థలం తక్కువగా ఉన్న లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. కొందరు వచ్చినా అధికారులు బిల్లులు చెల్లించడం లేదు.

నియోజకవర్గంలోని మంజూరైన మరుగుదొడ్ల వివరాలు

మండలం	మంజూరైనవి	పురోగతి	పూర్తయినవి
మహబూబాబాద్	2,832	2,218	614
గూడూరు	9,256	8,560	696
కేసముద్రం	685	653	32
నెల్లికుదురు	2,090	2,040	50



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహబూబాబాద్ మండలం బేతోల్ గ్రామానికి చెందిన ఆరిఫా రూ.15 వేల ఖర్చుతో మూడు నెలల క్రితం మరుగుదొడ్డి నిర్మించుకుంది. అయినా నేటికీ ఒక్కపైసా కూడా బిల్లు రాకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపింది.

బిల్లులు సకాలంలో అందిస్తున్నాం

రవీందర్, ఎంపీడీవో, మహబూబాబాద్

బిల్లుల చెల్లింపులో జాప్యం లేదు. సకాలంలో అందిస్తున్నాం. ముందుగా పునాది తీసుకుంటే రూ.6 వేలు, గోడలు నిర్మిస్తే మరో రూ.4,800, పూర్తిగా నిర్మిస్తే మరో రూ.1,200 చెల్లిస్తున్నాం. దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాల్లో నగదు జమవుతోంది. బిల్లుల చెల్లింపులో అలస్యమైతే వెంటనే సంప్రదించాలి. వంద శాతం నిర్మించేందుకు కృషి చేస్తున్నాం.

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలి



పూజలో పాల్గొన్న డీఎస్పీ

గూడూరు, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని డీఎస్పీ రాజమహేంద్రనాయక్ అన్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని ఆదర్శ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవ మండపం వద్ద బుధవారం డీఎస్పీ రాజమహేంద్రనాయక్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్సై రామారావు, అటవీక్షేత్రాధికారి రాజయ్య, వ్యవసాయాధికారి రాకేశ్, ఎంపీపీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెరాస నాయకుడి మృతికి సంతాపం

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు శివారు ఏపూరుకు చెందిన తెరాస సీనియర్ నాయకుడు, కుమ్మరి సంఘం మండలశాఖ గౌరవ అధ్యక్షుడు కొండపురం సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపీపీ వెంకన్న, తెరాస నాయకులు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

బస్సు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

పొనుగోడు(గూడూరు), న్యూస్‌టుడే: పొనుగోడులో చెన్నారావుపేటకు చెందిన ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు ఢీకొనడంతో భూక్య గోరి అనే మహిళ తలకు తీవ్రగాయాలయ్యాయి. పొనుగోడు శివారు కొత్తతండాకు చెందిన గోరి ఉదయం ద్విచక్రవాహనంపై పించన్ కోసం పొనుగోడుకు వస్తుండగా అతివేగంగా వచ్చిన స్కూల్ బస్సు ఢీకొనడంతో గోరి తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే గూడూరు సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు. గోరి తలకు తీవ్రగాయమై పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

కేసముద్రం, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ మండల కార్యదర్శి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీసీపీఎస్ఈఏ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబరు 1 నుంచి అమలవుతున్న సీపీఎస్ విధానంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సెప్టెంబరు 1న ఉద్యోగులు నలుపు రంగు బ్యాడ్జీలతో జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

మానుకోట టౌన్, న్యూస్‌టుడే: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆందోళనకు గురిచేస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేసే అంశంపై ప్రభుత్వం తన వైఖరిని ప్రకటించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పులి దేవేందర్ కోరారు. బుధవారం మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1న చేపట్టనున్న మూకుమ్మడి సెలవుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టనున్న నిరసన ప్రదర్శనలో అన్ని సంఘాల నాయకులు తరలిరావాలని టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఎస్టీయూ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, గోవర్ధన్, చాగంటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని అనంతరం గాంధీపార్కు వద్ద ముగుస్తుందని వివరించారు.

సీపీఎస్ విధానం రద్దు కోసం సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలకు అంధ ఉపాధ్యాయులు హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర అంధ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, ఉపాధ్యక్షుడు ఎన్.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

నెల్లికుదురు, న్యూస్‌టుడే: వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2017-18 సంవత్సరానికి గాను 826యూనిట్లు, రూ.67.45 లక్షలు మంజూరయ్యాయని మండల వ్యవసాయ అధికారి ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, జనరల్ సామాజిక వర్గాలకు చెందిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రహదారుల సమస్యలు పరిష్కరించాలి

మానుకోట టౌన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని రవాణా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ రహదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్‌యూబీ, ఆర్వోబీ, జాతీయ రహదారులు అధ్వానంగా ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, విజయ్, శంకర్, ప్రసాద్, వీరన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ రోడ్డు బురదమయం



మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండు లోకి వెళ్లే రోడ్డు దుస్థితి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: సురక్షితంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడమే ప్రధాన ధ్యేయమంటూ ఆర్టీసీ అధికారులు తరచూ చెబుతుంటారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండులోకి వెళ్లే మార్గంలో బురద దారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహించడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండులోకి వెళ్లేందుకు ప్రధాన మార్గంతో పాటు ద్వారం ముందు నుంచి పలు చోట్ల బురద మడుగులున్నా పట్టించుకోవడం లేదు. దీంతో ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. కనీసం నడిచి వెళ్లలేని దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

మహబూబాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ ఇంటిపార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ జన్మదినం సందర్భంగా బుధవారం ప్రాంతీయాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎల్.శంకర్‌చౌహాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



అద్దె ఇళ్లలో అంగన్‌వాడీ కేంద్రాలు..!

సొంత భవనాలు లేక అవస్థలు.. ఉన్నవాటికి మరమ్మతులు కరవు

జిల్లా కేంద్రంలో పెరుగుతున్న అద్దెలతో ఖాళీ చేసే పరిస్థితులు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: మాతా, శిశువులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్నా ప్రభుత్వం తరచూ చెబుతోంది. జిల్లాలో పలు చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస వసతులు లేక చిన్నారులు అవస్థలు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోనే ఎక్కువ సంఖ్యలో అద్దె ఇళ్లల్లో ఉన్న కేంద్రాల నిర్వహణ టీచర్లకు భారంగా మారింది. అద్దె పెంపు విషయంలో ఆయా గృహాల యజమానులకు, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నాయి. ఉన్న ఇంటిని ఖాళీ చేస్తే మరో చోట ఇళ్లు దొరకని దుస్థితి ఎదురవుతోంది. దీనికి కారణం మహబూబాబాద్ ఆరేళ్ల క్రితమే పురపాలక సంఘంగా ఏర్పాటు కావడం, ఇటీవల జిల్లా కేంద్రంగా మారడంతో ఇంటి అద్దెలకు రెక్కలొచ్చాయి. జిల్లా సంక్షేమ శాఖ మాత్రం ఒక్కో కేంద్రానికి నెలకు రూ.600 మించి అద్దె చెల్లించడం లేదు. అవి కూడా ప్రతి నెలా క్రమం తప్పకుండా కాకుండా ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. దీంతో కూడా సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. పట్టణంలో శివారు ప్రాంతాల్లో ఏ కాలనీకి వెళ్లినా ఒక గదికి కనీసం వేయి రూపాయలు వసూలు చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి రెండు గదులతో పాటు వంట గది కూడా ఉండాలి. నీటి వసతి, మరుగుదొడ్లు ఇన్ని సౌకర్యాలు కలిగిన ఇళ్ల వారు ఇచ్చే రూ.600 ఇచ్చేందుకు యాజమానులు ముందుకు రావడం లేదు. ఎప్పటి నుంచో ఉంటున్నారని వారిని బయటకు పంపలేక కొందరు సర్దుకుపోతుంటే మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం తరచూ ఇళ్లు మారుతుండటంతో ఇబ్బందికరంగా ఉందని టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.600, పట్టణ ప్రాంతాల్లో రూ.3,000 అద్దె చెల్లించే అవకాశముంది. జిల్లా కేంద్రమైన అనంతరం కూడా రూ.600 మాత్రమే ప్రభుత్వం విడుదల చేస్తోంది.

పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు

కేంద్రాలు :	56
సొంత భవనాలు :	4
పాఠశాలల్లో ఉన్నవి :	17
అద్దె భవనాలు :	35
శిశువులు :	2,627

నాలుగే సొంత భవనాలు

పట్టణంలో 56 కేంద్రాల్లో 2,627 మంది శిశువులు ఉన్నారు. కేవలం నాలుగు కేంద్రాలకే సొంత భవనాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవల ప్రభుత్వం పాఠశాల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని ఆదేశాలివ్వడంతో పట్టణంలో 17 కేంద్రాలను మాత్రమే అనుకూలంగా ఉన్న పాఠశాలల్లో తరలించి అక్కడే నిర్వహిస్తున్నారు. మిగిలిన కేంద్రాలు కొన్ని చోట్ల ఒక్క గదిలోనే ఉన్నాయి. పాత బజారులో 29 కేంద్రాలుంటే రెండింటికి మాత్రమే సొంత భవనాలుండగా, ఐదు కేంద్రాలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. కొత్త బజార్‌లో 27 కేంద్రాలుంటే రెండు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 12 కేంద్రాలను పాఠశాలల్లో కొనసాగిస్తున్నారు. పట్టణంలో మిగిలిన 35 కేంద్రాలు అరకొర వసతులున్న అద్దె భవనాల్లోనే ఆయా కేంద్రాలు కొనసాగుతున్నాయి. మిగిలిన కేంద్రాలను కూడా పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రతిపాదించారు. అయితే ఆ కేంద్రాలకు దూరంగా ఉండటంతో చిన్నారుల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ఉదాహరణకు హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న కేంద్రాన్ని నందినగర్ పాఠశాలలో విలీనం చేయాలని భావించారు. ఆ పాఠశాలకు వెళ్లాలంటే కనీసం రెండు కిలో మీటర్లు వస్తుంది. లేదంటే చెట్ల మధ్య నుంచి వెళ్లాల్సిందే. దీంతో ఆలోచన విరమించుకున్నారు. అలాగే ఇదే ప్రాంతంలో ఉన్న మరో రెండు కేంద్రాల పరిస్థితి అలాగే ఉంది. సొంత భవనం నిర్మించాలని పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. ఎక్కడా స్థలం లేదని వదిలేశారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా స్థలం లేదని మంజూరుకు వెనకాడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిశీలిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.


హౌసింగ్ బోర్డు కాలనీలో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం


ఏటిగడ్డతండా శివారులో ఉన్న గుట్టపై వృథాగా ఉన్న భవనం


ఇందిరా కాలనీలోని పాఠశాలలో అసంపూర్తిగా వదిలేసిన భవనం

ప్రతిపాదనలు పంపాం(((

డి.ఉషారాణి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు

పట్టణంలో సొంత భవనాలు లేని కేంద్రాలకు భవనాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించాం. స్థలం కేటాయిస్తే నిర్మాణం చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. పట్టణంలోని 17 కేంద్రాలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు.

ప్రజాప్రతినిధులు మౌనం వీడాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: అత్యధికంగా గిరిజనులు ఉన్న మహబూబాబాద్ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు మౌనం వీడాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సందీప్ కోరారు. గిరిజన ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యే రెడ్యానాయక్, శంకర్‌నాయక్ విశ్వవిద్యాలయంపై మాట్లాడకుండా ఉండటంపై పలు అనుమానాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు

మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థలు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్ అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దె భవనాల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, శ్రావణి, లావణ్య, శ్రీరామ్ పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి

పత్తిపాక(మహబూబాబాద్), న్యూస్‌టుడే: పట్టణంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పురపాలక ఛైర్‌పర్సన్ భూక్యా ఉమ పేర్కొన్నారు. పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని పత్తిపాక మందుల బజార్‌లో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.50 లక్షలతో నిర్మాణం చేయనున్న సిమెంట్ రహదారి నిర్మాణానికి బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు.

రైతు కమిటీలు పార్టీలకతీతంగా ఉండాలి

నెల్లికుదురు, న్యూస్‌టుడే: రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న రైతు కమిటీలు పార్టీలకతీతంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మట్లాడుతూ తెరాస కార్యకర్తలతో కమిటీలు వేస్తే రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.

ఉపకార వేతనాల గడువు తేదీని పొడిగించాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆదాయ, కుల, ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతున్నందున ఉపకార వేతనాల గడువు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శాంతికుమార్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని వివిధ మండలాల్లో తహసీల్దార్ కార్యాలయం నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ కాకపోవడం వల్ల ఉపకార వేతనాల కోసం అంతర్జాలంలో సకాలంలో దరఖాస్తులు చేసుకోలేదని, అందుకోసం గడువు పెంచాలని కోరారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నెల్లికుదురు, న్యూస్‌టుడే: సాక్షరభారత్ గ్రామ, మండల సమన్వయకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట దీక్ష నిర్వహిస్తూ ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలని, బకాయిపడిన బిల్లులు చెల్లించాలని కోరారు. కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించి, ప్రమాద బీమా వసతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీసీవోలు, సమన్వయకర్తలు డి.ఇందిర, అశోక్, వాణి, స్వాతి, లక్ష్మయ్య, నరసింహాచారి, మంజుల, పద్మ, అనిత, శోభ, మమత, తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న సాక్షరభారత్ సమన్వయకర్తలు

మాజీ జడ్పీటీసీ సభ్యుడిని పరామర్శించిన సీతక్క

కోనాపురం (కొత్తగూడ), న్యూస్‌టుడే: తెదేపా జిల్లా నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు కందిమల్ల మధుసూదన్‌రెడ్డిని బుధవారం ములుగు మాజీ ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఇటీవల మధుసూదన్‌రెడ్డి తల్లి బతుకమ్మ మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. బతుకమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సీతక్క వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు కారోజు రమేశ్, తెదేపా నాయకులు ధన్సరి ఎర్రయ్య, వెల్దండి వేణు, భిక్షపతి, మొగిలి, వెంకటనారాయణ తదితరులున్నారు.


కోనాపురంలో మధుసూదన్‌రెడ్డిని పరామర్శిస్తున్న సీతక్క

విద్యార్థి ఆత్మహత్యపై విచారణకు డిమాండ్

మహబూబాబాద్ క్రైం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైండ్ల యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రావణ్, వేణు, శ్రీవన్, యాశ్వంత్, ప్రభు, నవీన్, సంతోశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అక్రమాలపై విచారణ జరపాలని వినతి

కేసముద్రం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ క్షేత్రసహాయకురాలి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ మహమూద్‌పట్నం శివారు కాలనీ తండాకు చెందిన వాంకుడోతు వెంకన్న, భూక్యా సంతోష్, చందు, విజేందర్ రమేశ్ తదితరులు బుధవారం ఎంపీడీవో అరుణాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంత బిల్లుల చెల్లింపుకోసం రూ.200 డిమాండ్ చేస్తుందని ఆరోపించారు. క్షేత్ర సహాయకురాలిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO ... BABY CARE CENTERS, IRON & CEMENT, EYE CARE, COOKING ... DELIVERY, HOME APPLIANCES, THANKS GIVING, LOSS & FOUND
GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 75105.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు Cont: 9849145043, 9866584455.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ, బిటెక్, ఎంటెక్, MBA, M.Phil, P.hD. పూర్తి. Eligible for Govt. & Private Jobs. C/o. DSR కాలేజీ, HNK. Cell: 9346634381.

★ Inter/SSC One Sitting & Inter/ Dip Fail ఐనా! Degree. చివరి తేది 31st ★ Inter సప్లి/ Reg & NEET & EAMCET Classes. సాయి MEDHA. 9700327445.

HEALTH CARE

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర॥ 96660 70552, 96664 91238.

REAL ESTATE

HOUSE FOR SALE

WGL, CKM దేశాయిపేట్, E/F, 80 చ॥గజ G+1 6 రూమ్స్ పూర్తి వాస్తు, లోన్ సౌకర్యం, 23 లక్షలు. H No: 22-6-76 గల బిల్డింగ్ అమ్మబడును. 9885288679.

PLOT FOR SALE

HMDA Apprd. Bhongiri Warangal H/W facing 100AC New Layout, Gated Community Resi. Plots @6500/-. Bank Loan Avlb.✆ 9030083338.

TO-LET

COMMERCIAL

వరంగల్ గవిచర్ల క్రాస్ ఖమ్మం రోడ్ ముందు దారిలో 13x18 పొ॥ వె॥ గల 2 షట్టర్లు కిరాయికి ఇవ్వబడును. హాస్పిటల్‌కు అనుగుణంగా ఉండును. 9032162132.

SITUATIONS VACANT

Wanted Marketing Executives for Reputed Company Salary 10K+ Incentives & Retired Employees Cont: 9550885599

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

GNM నర్సులు మరియు ఆయాలు కావలెను. Cont: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్.

ఆయా కావలెను. USA లో ఉండటానికి 1 సం॥ పాపను చూసుకోవడానికి విజిటింగ్ వీసా కల్గిన వారికి ప్రాధాన్యం. 8639875531.

30 సం॥ల అనుభవం గల కన్స్ట్రక్షన్ కంపనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్, హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సంప్ర॥ 9885169696.

మీ జిల్లాలో & Hydలో గల కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 10వేలు to 17 వేలు/ pm రూం+మీ. సౌకర్యం చదువులేని వారికి కూడా ✆ 9951037941.

Wanted Drivers for Goods Vehicle. Sal: 12000/-, Daily Batha 100/-. Add: Sahithi Industries, Rampur. 9494057996, 9989057996.

ట్రాక్టర్ డ్రైవర్స్ వెంటనే కావలెను. సంప్ర: KUC Road, కొత్తుర్ X రోడ్, హన్మకొండ. Cell: 9849144418, 9494805259.

Wgl, Hnk లోకల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ & సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 7000-9000/-, Ph: 8297193237.

No Fee. Hyd లోని ప్రముఖ లిమిటెడ్ కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ క్యాటరింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ: 13-18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ ✆ 9121910923

HNK, Kishanpura లోని శ్రీ లక్ష్మి నర్సింగ్ హోమ్ నందు పని చేయుటకు BSc/GNM నర్సులు కావలెను. సం॥ 9848039034, 9182634040.

Wanted Receptionist with Good Looking Age: 18-30 Yrs. Qual: Inter & Degree. Part Time. Cont: 9121885047, 9121885048.

మా స్టోర్స్‌లోని ప్రొడక్ట్స్ సేల్స్ చేయుటకు ప్రమోటర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. Sal. 10,000 - 20,000. Part/ Full Time. Cont: 9100656568, 9491195347.

భారతదేశంలో No1 కం. ద్వారా అద్భుతమైన అవకాశం. పెట్టుబడి లేకుండా (F/P) టైం. వర్క్ చేసుకొని అధిక సంపదన పొందండి. సెల్: 79897 34924, 90005 07197.

అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానము కలిగి వుండాలి Cont: 9393442226, 9393442235.

వాటర్ ప్లాంట్‌లో పని చేయుటకు ఆటో డ్రైవర్స్ కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ సంప్ర॥ 8897976797, 7842236300.

Jyothi Technologies Wanted Lecturer to Teach B.Tech students ECE, Civil, MECH, EEE, CSE, All subjects & Branches, Cont: 9885500368.

SA Promotions కంపెనీలో సేల్స్ చేయుటకు M/F కావలెను జీతం 12k to 18k. No Fee రూం ఫ్రీ. గ్రామీణ ప్రాంతాల వారికి ప్రాధాన్యత 9393753514.

ప్రముఖ టెలికాం కంపెనీలో పని చేయుటకు Executives కావలెను. అర్హత డిగ్రీ & అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ 1st Floor, కందగట్ల గేట్ way KUC X Road, Hnk Ph: 0870-2511155.

Data Entry Operators కావలెను. Part Time/Full Time & Day/Night shift కలదు. Contact: Akshara IT Solution 9963475485, 9700791838.

Ward Boys (2 Pm- 10 PM) & GNM's for Balaji Hospital, SVN Road, Opp Ramlaxman Theatre, Wgl. Contact: 9963641616, 0870-2501919.

FACULTY / TEACHERS

Lady Teachers from Wgl City only Pre Primary & Hindi, Maths, Soc, Sci, Comp, Bio. Complete EM Background. ST. Thomos School, Labour Colony, Wgl, 9849397927.

Wanted Teachers Physics (VIII to X,) Nursery, Hindi(I to III), English (V to VIII) & Watchmen Cont: Rangashaipet WGL 8985786832, 8985786831.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు, Sep 15 న A.C. యాత్ర, దసరాకి Sep 26 న పూరి 5 రో॥ యాత్ర, లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉత్సాహంగా జానపద జాతర

కదలివచ్చిన కళాకారులు



ఆటపాటలతో ర్యాలీగా వస్తున్న జానపద కళాకారులు

నయింనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని జానపద కళాకారులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండలో జానపద జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ జంక్షన్ నుంచి కళాకారులు ఆటపాటలతో పబ్లిక్‌గార్డెన్ వరకు మహార్యాలీ నిర్వహించారు. స్థానిక నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో కళారూపాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కళాకారులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. 550 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించారని, మిగితా వారికి ఇచ్చే దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కళావైభవం తెలంగాణలోనే ఉందన్నారు. జోనల్ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కళాకారులను గుర్తించి రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రూ. 10 లక్షల వరకు రాయితీ రుణాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా కళాకారులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం మెజీషయన్ జయకర్ చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చుంచు లింగయ్య, తెలంగాణ సాంస్కృతిక సారథి వరంగల్ కో ఆర్డినేటర్ దారా దేవేందర్, పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్, కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్ పాల్గొన్నారు.



డప్పు చప్పుళ్లతో కళాకారులు..



మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

ఓరుగల్లులో కిర్రాక్ కబడ్డీ

రేపు 1కే రన్, పోటీలు

సందడి చేయనున్న బుల్లితెర తారలు



ఈనాడు, వరంగల్: బుల్లితెర తారలు ఓరుగల్లును అలరించనున్నారు. కిర్రాక్ కబడ్డీ పేరుతో జెమిని టీవీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కబడ్డీ పోటీల్లో పాల్గొనడానికి నగరానికి రానున్నారు. సెప్టెంబరు ఒకటో తేదీన (శుక్రవారం) ములుగురోడ్డు జంక్షన్‌లో ఉదయం 7 గంటలకు నిర్వహించే 1కే రన్‌లో పలువురు తారలు పాల్గొంటారు. బుల్లితెరపై వివిధ ధారావాహిక, ప్రాయోజిత కార్యక్రమాల్లో ఆకట్టుకుంటున్న తారలందరినీ ఒకేసారి చూడాలనుకుంటే ఈ రన్‌లో మీరూ పాల్గొనండి. అనంతరం గ్రేటర్ కార్పొరేషన్‌లోని ఇండోర్ స్టేడియంలో 11 గంటల నుంచి కిర్రాక్ కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 84 మంది తారలు 7 టీములుగా తలపడతారు. ప్రతి టీమ్‌కు ఒక నటి మెంటార్‌గా వ్యవహరించగా, మరో సీనియర్ నటి కెప్టెన్‌గా అలరిస్తారు. ప్రతి జట్టును ప్రోత్సహించడానికి ప్రఖ్యాత నటుడు ఛీర్‌స్టార్‌గా ఉంటారు. బరిలోకి దిగే 7 జట్లను నిర్వాహకులు ప్రకటించారు. గోదావరి థండర్స్, అమరావతి ఏంజెల్స్, ఓరుగల్లు వారియర్స్, నైజాం పోరీస్, కర్నూలు క్వీన్స్, చిత్తూరు ఛాలెంజర్స్, నెల్లూరు నెరజాణలుగా సుందరాంగులు కబడ్డీ పోటీల్లో జట్లుగా రానున్నారు. ఓరుగల్లు వారియర్స్ × నెల్లూరు నెరజాణలు, గోదావరి థండర్స్ × నెల్లూరు నెరజాణలు, అమరావతి ఏంజెల్స్ × ఓరుగల్లు వారియర్స్ జట్ల మధ్య కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో పోటీలు జరుగుతాయి. కిర్రాక్ కబడ్డీ పోటీలను ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9.30 గంటలకు జెమిని టీవీలో ప్రసారం చేస్తారు.

1న ఉపాధ్యాయ సంఘాల ధర్నా

బాలసముద్రం, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ ఏకశిలా పార్కు ముందు సెప్టెంబర్ 1వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ అర్బన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బద్ధం వెంకట్‌రెడ్డి, సీహెచ్.రవీందర్ రాజు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ధర్నా ప్రారంభమవుతుందని వివరించారు. అర్బన్, రూరల్ జిల్లాల పరిధిలోని టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, ఎస్‌టీఎఫ్‌టీఎస్, టీఎస్‌పీటీఏ, టీటీఎఫ్, టీయూటీఏ, ఎస్సీఎస్టీటీయూ(టి), టీజీపీఈటీఏ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు రావాలని కోరారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!



మంచాలు రాకపోవడంతో ఇలా...

రెండు నెలలు గడిచినా కొనసా...గుతున్న పనులు

గంగారం పాఠశాలలో అధునాతన సౌకర్యాల ఏర్పాటులో తీవ్ర జాప్యం

కొత్తగూడ, న్యూస్‌టుడే: మారుమూల ఏజెన్సీ గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ ప్రీతిమీన ప్రత్యేక చొరవ చూపారు. మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించిన విషయం విదితమే.. పాఠశాల అభివృద్ధి కోసం కలెక్టర్ జిల్లా కేంద్రంలో గంగారం, కొత్తగూడ మండలాలకు చెందిన అధికారులతో సమావేశమై బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను కొత్త హంగులతో తీర్చిదిద్దేందుకు కలెక్టర్ ప్రత్యేక నిధి నుంచి నిధులు కేటాయించారు. ఐటీడీఏ నుంచి కూడా నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. జూన్ నెలలో సమావేశాన్ని నిర్వహించి నెలరోజుల వ్యవధిలో పనులన్నీ పూర్తి చేయించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. రెండు నెలలు గడిచినా నేటికీ పనులు పూర్తికాలేదు. అధికారుల నిర్లక్ష్యంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితులతో ఆదర్శ పాఠశాలగా ఎప్పుడు రూపొందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

నెల రోజుల్లో పూర్తిచేయాలని చెప్పినా...

గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాలు కొత్త హంగులతో ఉండేందుకు కలెక్టర్ ఆదేశించారు. పనులు ప్రారంభించినప్పటికి అసంపూర్తిగా పనులు కొనసాగుతున్నాయి. డైనింగ్‌హాలు పక్కనే ప్లేట్లు శుభ్రం చేసుకునేందు ఏర్పాటుచేసిన నల్లాల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. గదిలో ఇంకా టైల్స్ వేయలేదు. బాలికలు కింద పడుకోకుండా పరుపులతో కూడిన త్రిబెడ్‌కాట్‌విత్ బాక్సులనే ఏర్పాటుచేయాల్సి ఉండగా ఇందుకు సంబంధించిన సామగ్రి వసతిగృహానికి చేరుకోలేదు. దీంతో ఇప్పటికి బాలికలు కిందనే నిద్రిస్తున్నారు. వసతిగృహానికి నిరంతర విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్తు సరఫరా సిస్టమ్ ఏర్పాటుకు నోచుకోలేదు. కట్టెల పొయ్యిని తొలగించి గ్యాస్‌పొయ్యిల ద్వారా విద్యార్థులకు వంట చేయాలని సూచించినప్పటికి గ్యాస్ మంజూరు కాకపోవడంతో నేటికీ కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారు. తరగతి గదుల్లో డబుల్‌బెంచ్‌లు ఏర్పాటు చేయలేదు. ఎల్‌ఈడీ టీవీ, లాండ్రీ మిషన్, విద్యార్థులు ఆడుకొనేందుకు క్రీడలకు సంబంధించి ఎలాంటి సామగ్రి సమకూర్చలేదు. పచ్చదనంతో కూడిన గార్డెనింగ్ పనులు ప్రారంభం కాలేదు. పాఠశాలలో కేవలం నీటిశుద్ధి యంత్రాన్ని మాత్రమే ఏర్పాటు చేశారు. డైనింగ్ పనులు ప్రారంభమైనప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. బాలికలకు ఇవ్వాలని చెప్పినా నైట్ డ్రస్సులు పంపిణీకి నోచుకోలేదు. బాలికలను దోమల బారినుంచి కాపాడేందుకు కిటికీలకు ఏర్పాటు చేయాల్సిన మెష్‌లు కొన్ని గదులకు మాత్రమే ఏర్పాటు చేసి వదిలేశారు. మిగిలిన పనులు పూర్తిచేసేందుకు ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నత్తనడకన నడుస్తున్న పనులు వేగవంతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నెలలోగా అధునాతన సౌకర్యాలు కల్పించాలని ఆశించిన కలెక్టర్ రెండు నెలలు గడిచినా పనులు పూర్తికాకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.



డైనింగ్‌హాల్ నల్లాల వద్ద పనులు చేస్తున్న దృశ్యం



అసంపూర్తిగా డైనింగ్ హాలు నిర్మాణం



కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయని దృశ్యం

సామాజిక న్యాయం కోసం సమైక్య పోరాటం



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న టీమాస్ ప్రతినిధులు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: అనేక ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొందరే ప్రయోజనాలు పొందుతున్నారని సామాజిక న్యాయం కోసం అన్నివర్గాలు సమైక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమవుతోందని టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు రాజమౌళి కోరారు. సెప్టెంబర్ 9న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న టీమాస్ ఫోరం ఆవిర్భావ సభ ప్రచార గోడపత్రికలను బుధవారం జగన్నాథం భవన్‌లో ఆవిష్కరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాలు కలగా మారాయన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న కుల వివక్ష, మహిళలు, దళిత, గిరిజనులపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. ఆవిర్భావ సభకు రాష్ట్ర నేతలు హాజరవుతున్నారని సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

'ఎఫ్‌బీవో' పోటీ పరీక్షలకు శిక్షణ

మహబూబాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్న గిరిజన అభ్యర్థులకు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా నెల రోజుల పాటు వరంగల్‌లోని పీటీజీసీలో ఉచిత వసతితో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నారాయణస్వామి తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 6 లోగా అంతర్జాలంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 21 నుంచి తరగతులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. అర్హులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ పుస్తకాలు అందజేత

మహబూబాబాద్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు పుస్తకాలను గాంధీభవన్‌లో మంగళవారం సభ్యత్వాల నమోదు పుస్తకాలను జిల్లా ఇన్‌ఛార్జి శారదకు అప్పగించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో బూత్‌ల వారీగా నమోదు చేసిన సభ్యత్వ పుస్తకాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు అప్పగించినట్లు పార్టీ నేతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సుచిత్ర, జడ్పీఫ్లోర్ లీడర్ ఎం.వెంకన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ



రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న బాంబుస్క్వాడ్

మహబూబాబాద్ క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనాలను విస్తృతంగా తనిఖీ చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో బాంబ్‌స్క్వాడ్, కొత్తబజారు, పాతబజారులోని పోలీసులు తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేసినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న బ్యాగులను పరిశీలించి, వ్యక్తులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ద్విచక్రవాహనాలు తనిఖీలు చేసి డ్రైవింగ్ లైసెన్స్, పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. శాంతిభద్రతల దృష్ట్యా జిల్లాలో తనిఖీలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోనే సాయంత్రం దాకా 70 వాహనాలు సీజ్ చేశారు.

రైల్వేస్టేషన్‌లో సమస్యలపై నివేదిక ఇవ్వాలి

మహబూబాబాద్ క్రైం, న్యూస్‌టుడే: మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌ను బుధవారం రైల్వే చీఫ్ కమ్యూనికేషన్ ఇంజినీర్ బి.గోపిసింగ్ తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం 1, 2లోని పరిశుభ్రతపై పరిశీలించారు. తాగునీటి సమస్య, విద్యుత్తు తదితర సమస్యలపై ఆరా తీశారు. ఇక్కడి సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడి సమస్యలపై వెంటనే సికింద్రాబాద్‌కు నివేదిక ఇవ్వాలని కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌ను కోరారు.

సామూహిక సెలవు కోరుతూ వినతి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సామూహికంగా సాధారణ సెలవు పెడుతూ ప్రాంతీయ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ చింత రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర కోకన్వీనర్ బైరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఎస్ విధానంపై నిరసన తెలుపుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే దర్నాలో పాల్గొనేందుకు ఉద్యోగులు సామూహికంగా సాధారణ సెలవు కోరుతూ వినతి పత్రం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



కల్యాణ్

కేసముద్రం, న్యూస్‌టుడే: స్టూడెంట్స్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల్లో కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన వజ్జ కల్యాణ్ అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అండర్-19 విభాగంలో ఎంపికైనట్లు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శిరిపంగి భరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25 నుంచి 27 దాకా మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన కల్యాణ్ బంగారు పతకాన్ని సాధించారు. సెప్టెంబరులో నేపాల్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో భారత జట్టులో ఆడనున్నట్లు పేర్కొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

కొత్తగూడ, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడలో తహసీల్దార్ ఉప్పలయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా రైతులకు పంట రుణాలివ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. లేకుంటే నేరుగా ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



నేటి చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
	కిలో వెల రూపాయలలో	
ఫారం	87	86
హోల్‌సేల్	-	-
లైవ్ రిటైల్	102	101
డ్రెస్డ్ స్కిన్‌తో	143	146
స్కిన్‌లెస్	168	172

సుగుణ : 93479 48884, 93464 02116

వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట

అభ్యర్థుల ఎంపికకు ముఖాముఖి



అభ్యర్థుల ఎంపికలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: వృత్తి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడంతో పాటు వాహన సౌకర్యం కల్పించేందుకు బుధవారం వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక కోసం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ శాఖలకు చెందిన అభ్యర్థులు 267 మంది హాజరయ్యారు. బీసీ సంక్షేమ శాఖ నుంచి 106 మంది అభ్యర్థులకు 60 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి 257 మంది అభ్యర్థులకు 161 మంది, సాంఘీక సంక్షేమ శాఖ నుంచి 34 మందికి 24, మైనార్టీ సంక్షేమ శాఖ నుంచి 42 మందికి 22 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ఉబర్ సంస్థ ప్రతినిధులు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యం పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా సంక్షేమ శాఖల అధికారులు టి.నారాయణస్వామి, రాజు, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



అడుగేయండి!

ఆధునిక సాగుతో కష్టనష్టాలకు చెల్లు రాయితీలతో ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

న్యూస్‌టుడే, కేసముద్రం

ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విత్తనం వేసిన రోజు నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులకు అడుగడుగునా కష్టాలు.. నష్టాలు. సాగులో ఎదురవుతున్న ఈ పరిస్థితులను తట్టుకొని నిలిచేందుకు ప్రత్యామ్నాయంగా ఆధునిక సాగువైపు దృష్టి సారిస్తున్నారు. వాతావరణ పరిస్థితులను తట్టుకొని తక్కువ సమయంలో.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వాలు కూడా వివిధ శాఖల ద్వారా తగిన ప్రోత్సాహం అందిస్తోంది. ఆధునిక సాగుకు అవసరమైన రాయితీలను కల్పిస్తోంది. సాగులో ఆధునిక పద్ధతులు.. అందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' అందిస్తోన్న ప్రత్యేక కథనం.

మల్చింగ్..

నేలపై పాలిథీన్ పత్రం పరిచి దానికి రంధ్రాలు చేసి వాటిల్లో విత్తనాలు విత్తి సాగు చేయడాన్ని మల్చింగ్ అంటారు. దీనివల్ల కలుపును సమర్థంగా నియంత్రించవచ్చు. నీరు ఆదా అవుతుంది. తెగుళ్లను అరికట్టవచ్చు. బిందు సేద్యం సౌకర్యం కలిగి ఉండాలి. ఒక ఎకరా సాగుకు రూ.32వేల ఖర్చు అవుతుంది. అందులో ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీ కల్పిస్తుంది. ఒక రైతుకు గరిష్ఠంగా ఒక హెక్టారు వరకు రాయితీ ఇస్తారు.

పాలీ హౌస్

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడిని సాధించవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా మార్కెట్‌లో డిమాండ్ కలిగిన పూల మొక్కలు, పండ్లు, కూరగాయల సాగు చేయవచ్చు. సాధారణ పరిస్థితులతో పోలిస్తే నాలుగు రెట్లు అధిక దిగుబడి వస్తుంది. చీడపీడల బెడద తక్కువ. దీని నిర్మాణానికి ఒక ఎకరాకు రూ.33.7 లక్షలు ఖర్చు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా 75 శాతం రాయితీ కింద రూ.25.32లక్షలు అందజేస్తుంది. రైతులందరూ అర్హులే. చిన్న, సన్న కారు రైతులకు ప్రాముఖ్యం ఉంటుంది.

పందిరి సాగు




రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా శాశ్వత పందిరి నిర్మాణం కోసం ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది. తీగజాతి కూరగాయల దిగుబడి పెంచడంతోపాటు నాణ్యత పెంచడానికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఎకరాకు రూ.2.17 లక్షలు ఖర్చు అవుతుంది. ఉద్యాన శాఖ 50 శాతం రాయితీ కల్పిస్తుంది. కూరగాయల రవాణాకి 50 శాతం రాయితీపై 40 ప్లాస్టిక్ బుట్టలను అందజేస్తుంది. కూరగాయల విత్తనాలను 50 శాతం రాయితీపై అందజేస్తుంది.

పండ్ల తోటల సాగు

సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకం ద్వారా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, రేగు, సీతాఫలాలు, పండ్ల తోటల పెంపకానికి అయ్యే ఖర్చులో 40 శాతం రాయితీ కల్పిస్తుంది. ఒక రైతుకు గరిష్ఠంగా 4 హెక్టార్ల వరకు రాయితీ కల్పిస్తుంది. రాయితీని విడతల వారీగా మొదటి సంవత్సరం 60 శాతం, రెండో సంవత్సరం 20శాతం, మూడో సంవత్సరం 20 శాతం అందజేస్తుంది.

సునందిని పథకం..



ఆడ దూడల పోషణ కోసం పశుసంవర్ధక శాఖ సునందిని పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా 4నుంచి 10 నెలల వయసు కలిగిన దూడలను ఎంపిక చేస్తారు. 3 క్వింటాళ్ల దాణాను దశల వారీగా అందించడంతోపాటు దూడకు బీమా కల్పిస్తారు. దూడ చనిపోతే వయసు ఆధారంగా ఒక సంవత్సరం దూడకు రూ.10వేలు, 2 సంవత్సరాల దూడకు రూ.20 వేలు, 3 సంవత్సరాల దూడకు రూ.30వేలు అందజేస్తారు. ఆడ దూడలు కలిగిన రైతులు పశు వైద్యశాలలో రూ.200 చెల్లించి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

పట్టు పురుగుల పెంపకం



షెడ్డు నిర్మాణం కోసం ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.75 శాతం రాయితీ కల్పిస్తున్నారు. 50 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు కలిగిన షెడ్డు నిర్మాణానికి రూ.2.75 లక్షలు ఖర్చు అవుతుండగా గ్రామీణ ఉపాధి పథకం నుంచి రూ.2.06 లక్షలు అందజేస్తుంది. 30 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు కలిగిన షెడ్డు నిర్మాణానికి రూ.1.75 లక్షలు ఖర్చు అవుతుండగా రూ.1.31 లక్షలు అందజేస్తుంది. పట్టుపురుగుల పెంపకానికి అవసరమయ్యే నేత్రికలు, స్టాండ్లు, ట్రేలు 75శాతం రాయితీపై అందజేస్తున్నారు.

చేపల పెంపకం



రైతులు మత్స్య శాఖ జిల్లా కమిటీకి దరఖాస్తు చేసుకోవాలి. ఆ శాఖ అధికారులు చేపల చెరువును తవ్వించడంతోపాటు చేప పిల్లల విత్తనం, మేతకు రూ.8.5 లక్షలు ఖర్చు అవుతుంది. నీలి విప్లవం పథకం కింద ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పిస్తుంది. ఒక రైతుకు గరిష్ఠంగా రెండు హెక్టార్ల వరకు రాయితీ కల్పిస్తుంది. చేప పిల్లల పెంపకం కోసం ఒక యూనిట్‌కు రూ.7.5లక్షలు పెట్టుబడి అవుతుండగా అందులో 50 శాతం ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది.

కేజ్‌కల్చర్(పంజరంలో చేపల పెంపకం)



పెద్ద పెద్ద చెరువులు, రిజర్వాయర్లలో కొంత ప్రదేశంలో పంజరంలా వలను ఏర్పాటు చేసి చేపల పెంచడాన్ని కేజ్ కల్చర్ అంటారు. వేసవిలో కూడా 20 అడుగుల నీరు ఉండే ప్రదేశాల్లో ఇది అనుకూలంగా ఉంటుంది. ఒక యూనిట్ ఖర్చు రూ.30 లక్షలు ఉండగా అందులో ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తుంది. మత్స్య సహకార సంఘాలకు ప్రాధాన్యం.

పుట్టగొడుగుల పెంపకం



వీటి పెంపకంపై ఆసక్తి కలిగిన రైతులకు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నైపుణ్యాభివృద్ధి పథకం కింద శిక్షణ ఇస్తున్నారు.



విశ్వవ్యాప్తం.. పరిశోధనల పరిమళం

ప్రముఖ విదేశీ వర్సిటీల్లో కేయూ పరిశోధకులు

అంతర్జాతీయ సదస్సుల్లో మన ప్రతిభావంతులు

న్యూస్‌టుడే, కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయంలోని సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, తాత్కాలిక అధ్యాపకులు విదేశాల్లో కేయూ పేరు ప్రతిష్ఠలను చాటుతున్నారు. కేంద్ర మానవ వనరుల నిర్వహణ మంత్రిత్వ శాఖ, యూజీసీ, పలు పరిశోధన సంస్థలు ఆందిస్తున్న ఫెల్లోషిప్‌లను అందిపుచ్చుకుంటున్నారు. ఒకవైపు బోధన సాగిస్తూనే పరిశోధనలపై మక్కువను పెంచుకుంటున్నారు. దేశాల్లోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల్లో పరిశోధనలు చేస్తున్నారు. కొత్త అన్వేషణలపై దృష్టిసారించి పరిశోధన రంగంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే బయోటెక్నాలజీ విభాగాం సహాచార్యులు డాక్టర్ టి.శాస్త్రి అమెరికాలోని మిస్సిసీపీ విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు పరిశోధనలు చేశారు. డాక్టర్ పి.శ్రీనివాస్ అక్కడే పరిశోధన చేస్తున్నారు. ఇదే విభాగానికి చెందిన తాత్కాలిక అధ్యాపకుడు డాక్టర్ పి.మహేందర్ ఇంగ్లండ్‌లో పరిశోధనలు చేశారు. కేయూ రసాయనశాస్త్రంలో సీనియర్ ఆచార్యులు వడ్డే రవీందర్ పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తిచేసిన ఎం.చంద్రశేఖర్ దక్షిణ కొరియాలోని గోచన్ విశ్వవిద్యాలయంలో పరిశోధనలు కొనసాగిస్తున్నారు. బయోటెక్నాలజీ విభాగం పరిశోధకుడు డి.రామకృష్ణ హంగేరిలో పరిశోధనలు చేస్తున్నారు. వీరంతా ఏడాది పాటు ఆయా వర్సిటీల్లో పరిశోధనలు చేసి కేయూలో నివేదికలను అప్పగించాల్సి ఉంటుంది. వీరిలో కొందరికి కేంద్ర ప్రభుత్వం, మరికొందరికి విదేశాల్లోని పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాయి.

అమెరికాలో కొత్త వంగడాలపై..

– డాక్టర్ టి.శాస్త్రి, బయోటెక్నాలజీ విభాగం, సహాచార్యులు



కేయూ బయోటెక్నాలజీ విభాగంలో సహాచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ టి.శాస్త్రి అమెరికాలోని మిస్సిసీపీ విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు పరిశోధనలు కొనసాగించి ఇటీవలే కేయూలో విధుల్లో చేరారు. యూజీసీ అందించే డాక్టర్ సీవీ.రామన్ పోస్ట్‌డాక్టరల్ ఫెల్లోషిప్‌పై ఆయన ప్లాంట్ అండ్ సోషియో, సైన్స్ అండ్ ఫారెస్ట్రీ విభాగంలో అక్కడి సీనియర్ ఆచార్యులు రాజారెడ్డితో కలిసి పరిశోధనలు చేశారు. పరిశోధనా పత్రాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే వ్యవసాయ వంగడాలపై ఆయన పరిశోధనలు చేశారు. మన దేశ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండే వంగడాల అభివృద్ధిపై ప్రయోగశాలల్లో పరిశోధనలు చేశారు. ప్రధానంగా వరి, మొక్కజొన్న, చిలగడదుంప, సోయాబీన్‌లపైనే ఆయన పరిశోధన కొనసాగింది. పరిశోధనలో భాగంగా అమెరికాలోని 26 విశ్వవిద్యాలయాలను సందర్శించి మరిన్ని విషయాలపై అవగాహన పెంచుకున్నారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సదస్సుల్లో పాల్గొని తన పరిశోధన అంశాల్ని వివరించారు. యూఎస్‌ఏలోని బయోలాజికల్ రీసెర్చ్ కేంద్రం, హంగరీలోని జెగెడ్ విశ్వవిద్యాలయంతో ఎంవోయూను కుదుర్చుకున్నారు. త్వరలో హంగరీలో పరిశోధనలు చేస్తానని చెప్పారు.

హంగేరిలో వ్యాధి నిరోధక వంగడాలు..

– డి.రామకృష్ణ, బయోటెక్నాలజీ పరిశోధకుడు



కేయూ బయోటెక్నాలజీ విభాగం సహాచార్యులు డాక్టర్ టి.శాస్త్రి పర్యవేక్షణలో పరిశోధనలు చేస్తున్న డి.రామకృష్ణ హంగేరిలో ప్రస్తుతం ఉన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఇండో-హంగేరియన్ ఫెల్లోషిప్‌కు ఎంపికై పరిశోధనలు చేస్తున్నారు. హంగేరిలోని జెగెడ్ విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు బయోలాజికల్ పరిశోధన కేంద్రం ఆచార్యులు లాసినోజబడోస్ పర్యవేక్షణలో రీసెర్చ్ చేస్తారు. 'వ్యాధి నిరోధక వంగడాలను అభివృద్ధి చేయడంపైనే పరిశోధనలు చేస్తున్నట్లు రామకృష్ణ చెప్పారు. నీటి ఎద్దడిని తట్టుకొని అధిక దిగుబడినిచ్చే మొక్కలపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. తన పరిశోధనలకు అయ్యే ఖర్చును హంగేరి ప్రభుత్వం సమకూరుస్తోందని చెప్పారు.

క్యాన్సర్ కారకాలపై దృష్టి..

– డాక్టరు పి.మహేందర్, బయోటెక్నాలజీ



కేయూ బయోటెక్నాలజీ విభాగం తాత్కాలిక అధ్యాపకుడు డాక్టర్ పి.మహేందర్ ఇంగ్లండ్‌లో క్యాన్సర్ కారకాలపై పరిశోధనలు చేశారు. కేయూ బయోటెక్నాలజీ విభాగం విశ్రాంతాచార్యులు పి.సదానందం పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్ బయోమార్కర్స్ ఇన్ అసెస్‌మెంట్ ఆఫ్ బ్రెస్ట్ అండ్ సర్వైకల్ క్యాన్సర్' అంశంపై పరిశోధనతో డాక్టరేట్ అందుకున్నారు. పరిశోధనలు చేస్తూనే ఇంగ్లండ్‌లోని న్యూక్యాసిల్‌లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఏజింగ్ అండ్ హెల్త్‌లో ఐదు నెలల పాటు పరిశోధనలు చేశారు. క్యాన్సర్ పెరుగుదలకు కారణమైన టిలోమరేజ్ అనే ఎంజైమ్ పనితీరుపైనే ప్రధానంగా దృష్టి సారించారు. మహిళల్లో వచ్చే బ్రెస్ట్ అండ్ సర్వైకల్ క్యాన్సర్‌లో కీలకమైన టిలోమరేజ్ ఎంజైమ్‌ను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను ఎలా నివారించడం సాధ్యమవుతుందో ఆయన వెల్లడించారు. యూజీసీ అందించే రాజీవ్‌గాంధీ ఫెల్లోషిప్‌కు ఎంపికయ్యారు. డాక్టరేట్ అనంతరం కేయూలో యూజీసీ పీడీఎఫ్‌ను పూర్తిచేశారు. కేయూ విశ్రాంతాచార్యులు ఎ.సదానందం పర్యవేక్షణలో 'టిలోమరేజ్ ఇన్‌హిబిషన్ బై కర్కుమిన్' అంశంపైన పీడీఎఫ్ ద్వారా పరిశోధనలు కొనసాగించారు.

దక్షిణ కొరియాలో రసాయన శాస్త్రంలో పరిశోధనలు

– డాక్టర్ ఎం.చంద్రశేఖర్, కేయూ రసాయశాస్త్రం పీడీఎఫ్ పరిశోధకుడు



కేయూ రసాయశాస్త్రం సీనియర్ ఆచార్యులు వడ్డే రవీందర్ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేసిన ఎం.చంద్రశేఖర్ గత నెలలో కేయూ నుంచి డాక్టరేట్ పొందారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్ ఫెల్లోషిప్‌ను సాధించారు. 2011 నుంచి 2016 వరకు కేయూలో పరిశోధనలు చేశారు. 'డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ మెథడాలజీస్ ఫర్ ది సింథసిస్ ఆఫ్ బెంజోఫ్యూజ్డ్ హెటిరోసైక్లిక్స్ వయా కార్బన్, కార్బన్, కార్బన్ నైట్రోజిన్ హెటిరో ఆటమ్‌బాండ్‌ఫామింగ్ రియాక్షన్ కాటలైజ్డ్ బై ఆర్గానో అండ్ ఆర్గానోమోటాలిక్, నైట్రోజన్ హెటిరోసైక్లిక్ కార్బన్స్' అనే అంశంపైన ఆయన సమర్పించిన పత్రాలకు జులైలో కేయూ డాక్టరేట్ ప్రకటించింది. ఆ వెంటనే చంద్రశేఖర్ దక్షిణ కొరియాలోని హిచిగాన్ పట్టణంలోని గోచన్ విశ్వవిద్యాలయం అందించే పీడీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్కడి ఫెల్లోషిప్ లభించడంతో ప్రస్తుతం పరిశోధనలు చేస్తున్నారు. 'నైట్రోజన్-హెటిరో సైక్లిక్ కార్బన్స్ కాటలైజ్డ్ సింథసిస్ ఆఫ్ బయోలాజికల్లీ యాక్టివ్ స్మాల్ మాల్కిల్స్' అనే అంశంపై అక్కడి సీనియర్ ఫార్మసీ ఆచార్యులు కిమ్ మీహయర్ పర్యవేక్షణలో ఏడాది పాటు పరిశోధనలు చేస్తారు. గత నెలలో డాక్టరేట్ పట్టా అందుకోవడానికి కేయూ వచ్చిన చంద్రశేఖర్ తన పరిశోధనల గురించి 'న్యూస్‌టుడే'కు వివరించారు. వచ్చే ఏడాది జనవరిలో పూర్తిచేస్తానని, ఆ తరవాత కూడా మరో ఏడాది పొడిగిస్తారని చెప్పారు.

మెరిసిన సృజన





ఛాయా చిత్ర గ్రాహకుడికి అంతర్జాతీయ పురస్కారాలు

చిన్నమడూరు (దేవరుప్పుల), న్యూస్‌టుడే

దేవరుప్పుల మండలం చిన్నమడూరుకు చెందిన ఫొటోగ్రాఫర్ పన్నాల జగన్ సృజనకు గుర్తింపు లభించింది. ఆయన తీసిన ఫ్లెమింగ్ పక్షుల చిత్రానికి రెండు అంతర్జాతీయ పురస్కారాలు వచ్చాయి. జగన్ వృత్తిరీత్యా ప్రైవేటు కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడు. ఫొటోగ్రఫీ ఆయన ప్రవృత్తి. పక్షి ప్రేమికుడైన జగన్ పక్షుల జీవన సరళిపై వేలాది నిశ్చల ఛాయా చిత్రాలు తీసి పలు బహుమతులు పొందారు. ఈ క్రమంలో హైదరాబాదులోని అమీనాపూర్ చెరువులో కనిపించిన అరుదైన ఫ్లెమింగ్ పక్షులను తన ఛాయాగ్రాహకంలో బంధించి అంతర్జాతీయ పోటీలకు పంపారు. అంతర్జాతీయ స్థాయిలో బాస్ ఇంటర్నేషనల్ సలూన్ ఆఫ్ ఫొటోగ్రఫీ నిర్వహించిన పోటీలో ప్రకృతి ఆరాధన విభాగంలో రజత పతకం, ఆసియన్ ఇంటర్నేషనల్ సలూన్ ఆఫ్ ఫొటోగ్రఫీ పోటీల్లో మరో రజత పతకం సాధించారు. వీటితో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఖండాంతరాల్లో కల్లెడ కీర్తి

పట్టుదల, శ్రద్ధాసక్తులతో ఉన్నత స్థానాలకు క్రీడాకారులు



ఆర్చరీలో ప్రతిభ చాటుతున్న ఆర్డీఎఫ్ విద్యార్థులు



న్యూస్‌టుడే, కల్లెడ (పర్వతగిరి)

కల్లెడ.. ఇదో మారుమూల గ్రామం.. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలంలో సాధారణ ప్రాంతం. బస్సు సౌకర్యం కూడ అంతగాలేని పల్లె ప్రస్తుతం ఖండాంతరాల్లో కీర్తి పతాకాల్ని ఎగురవేస్తోంది. విలు విద్య (ఆర్చరీ)లో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపును సాధించారు. మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు కల్లెడ గ్రామంలోని రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఆర్డీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలు విద్య శిక్షణ కేంద్రంలో కఠోర శిక్షణతో రాటుదేలి పతకాలకు గురిపెడుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలను మెడలో వేసుకుంటున్నారు.

2002 జులై 21వ తేదీన కల్లెడలోని గ్రామీణ రూరల్ పాఠశాల (కేఆర్ఎస్)లో ఆర్చరీ ఆకాడమీని ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన శిక్షకుడు ప్రబీర్‌దాస్‌తో 15 మంది విద్యార్థులకు విలు విద్యలో మెలకువలు నేర్పడం ప్రారంభించారు. ఏటా 15 నుంచి 20 మంది విద్యార్థులను వారి దేహదారుఢ్యాన్ని పరీక్షించి శిక్షణకు ఎంపికచేశారు. ఉదయం 3 గంటలు, సాయంత్రం 3 గంటల పాటు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందేవారు ఫిట్‌గా ఉండేందుకు ఉదయం పాలు, గుడ్డుతో పాటు అల్పాహారం, సాయంత్రం శిక్షణ అనంతరం పాలు, గుడ్డు అందించడంతో వారంతా ఆర్చరీ క్రీడలో చిచ్చరపిడుగుల్లా రాణిస్తూ కల్లెడకు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు.

ఫలిస్తున్న నిర్వాహకుల కృషి..: ఆటల్లో ప్రోత్సహిస్తే పల్లెల్లో కూడ ఆణిముత్యాలు ఉంటారని ఆర్డీఎఫ్ నిర్వాహకులు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు తెలంగాణలో తొలిసారిగా చాటారు. ఆయనే ఆర్చరీ ఆకాడమీని స్థానికంగా ఏర్పాటుచేశారు. అకాడమీలో శిక్షణ పొందుతూ పలు స్థాయిల్లో ప్రతిభకనబరుస్తున్న క్రీడాకారులను జంషెడ్‌పూర్‌లోని టాటా ఆర్చరీ ఆకాడమీకి పంపించి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో వారంతా ప్రతిభ చాటుతున్నారు. అదే ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడడంతో ఆర్డీఎఫ్ నిర్వాహకుల కృషి ఫలిస్తోంది.

ప్రతిభతో ఉద్యోగాలు.. : కల్లెడ ఆర్చరీ అకాడమీలో విల్లంబులు చేతపట్టి మొట్ట మొదటిసారిగా ఒలింపిక్స్‌లో పాల్గొన్న వర్ధినేని ప్రణితతో పాటు పలువురు క్రీడాకారులు రైల్వే, ఆర్మీ, ఐటీబీపీ శాఖల్లో ఉద్యోగాలు పొందారు. ఆటతోనే అంతర్జాతీయ స్థాయికి చేరామని, విదేశాల్లో పతకాలు సాధించామని క్రీడాకారులు చెబుతున్నారు. క్రీడలో చాటిన ప్రతిభతోనే ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో రాణిస్తున్నామని క్రీడాకారులు చెబుతున్నారు.

ఆర్డీఎఫ్ కృషితోనే కోచ్‌గా ఎదిగా..

– వర్ధినేని ప్రణీత, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్చరీ కోచ్



పాఠశాల స్థాయి నుంచే కల్లెడ గ్రామీణ పాఠశాలలో ప్రత్యేక కోచ్‌తో ఆర్చరీలో శిక్షణ ఇవ్వడం వల్లే నేను 2008లో బీజింగ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో పాల్గొన్నాను. ఆర్డీఎఫ్ నిర్వాహకుల సహకారంతోనే ముందుగా రైల్వే శాఖలో ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన అకాడమిలో ఆర్చరీ కోచ్‌గా ఎంపికయ్యాను. ప్రస్తుతం కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నాను. ఆర్డీఎఫ్ సంస్థ అందించిన సేవలు నా జీవితంలో మరువలేనివి.

పట్టుదలతో ప్రతిభ..

– వేమునూరి శారద, అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి, ఐటీబీపీ ఉద్యోగి



పట్టుదల ముందు పేదరికం అడ్డుకాదని పాఠశాల ఉపాధ్యాయులు, కోచ్‌లు చెప్పిన మాటలే నన్ను అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా ప్రోత్సహించాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం నుంచి వచ్చిన నాకు ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ వెలుగుబాట చూపింది. ఆర్చరీలో రాణించి అన్నయ్య రాజు ఆర్మీలో ఉద్యోగం సాధించగా నేను ఐటీబీపీలో ఉద్యోగం చేస్తున్నాను. మా కుటుంబం ప్రస్తుతం ఆనందంగా ఉందంటే ఆర్చరీయే కారణం. ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.

ఆర్చరీలో రాణించి ఉద్యోగిగా ఎదిగాను..

– ముద్దరబోయిన రంజిత్‌కుమార్, టీటీఈ, రైల్వే



ఆర్చరీ క్రీడలో పలుస్థాయిల్లో పతకాలను సాధించి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగినయ్యాను. రైల్వేలో టీటీఈగా పనిచేస్తున్నాను. క్రీడలో కాకుండా చదువులోనే ముందుకుపోతే జీవితానికి భద్రత లేకుండాపోయేది. ఆర్డీఎఫ్ నిర్వాహకుల సహకారంతో జాతీయ, అంతర్జాతీయస్థాయి ఆర్చరీలో రాణిస్తున్నాను. మారుమూల గ్రామంలో అకాడమీని ఏర్పాటుచేయడంతో ఎంతో మంది విద్యార్థులకు అండగా మారింది. పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులు 25 మంది వరకు జాతీయ, అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారులుగా ఎదిగారు.

శిక్షణ తీసుకున్న అకాడమీలోనే కోచ్‌గా..

– గుగులోతు చందూలాల్, కోచ్



శిక్షణ పొందిన అకాడమీలోనే కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నాను. ఆర్డీఎఫ్ అకాడమీలో శిక్షణ ప్రారంభించి జంషెడ్‌పూర్ టాటా అకాడమీలో మెరుగైన శిక్షణతో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పలు పతకాలు సాధించాను. ఆటలంటే తెలియని తండాలో జన్మించిన నాకు ఆర్చరీ క్రీడే ఆదరువుగా మారింది. సెప్టెంబర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు కోచ్‌గా 25 మంది క్రీడాకారులతో సిద్ధమవుతున్నాను.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మడికొండ, న్యూస్‌టుడే: మడికొండ పారిశ్రామికవాడలో సైకిల్‌పై కూలీకి వెళ్తున్న ఇద్దరు కార్మికులను రోడ్డు దాటుతూ ట్రాక్టర్ వేగంలో ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు తాపీ మేస్త్రీ కార్మికులు ఐలయ్య, కుమారస్వామిలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష్య సాక్షుల కథనం ప్రకారం.. మడికొండ నుంచి ఇండస్ట్రీయల్‌లో పనిచేయడానికి సైకిల్‌పై వెళ్తున్న కార్మికులను రొట్టెబండ వద్ద రోడ్డు దాటుతుండగా రాంపూర్ నుంచి మడికొండ వైపు వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. స్థానికులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి..

మడికొండ, న్యూస్‌టుడే: ఆటోను లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం మడికొండ చౌరస్తాలో చోటు చేసుకుంది. మడికొండ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలానికి చెందిన మత్తేశ్, మధుకర్, సుమాంజలి ఆటోలో కాజీపేట నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. ప్రమాదంలో ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న మత్తేశ్, సుమాంజలికి తీవ్ర గాయాలు కాగా, మధుకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను స్థానిక పోలీసులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

కొమ్ముల వంచ(నర్సింపహుల పేట), న్యూస్‌టుడే: కొమ్ములవంచ శివారు పాత చెరువు సమీపంలోని దుర్గమ్మగుడిలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఆలయ కమిటీ సభ్యుల కథనం ప్రకారం.. ఆలయం తలుపుల తాళాలు పగులగొట్టి వెలుపల ఉన్న పెద్ద హుండీని, గర్భగుడిలోని చిన్న హుండీని అపహరించారు. దుర్గమ్మతల్లి విగ్రహంపై ఉన్న పుస్తెలతాడు, కాళ్లకు ఉన్న వెండి మెట్టెలు, గాజులు, బంగారు పాదాలు అపహరించుకుపోయినట్లు వారు పేర్కొన్నారు. వీటి విలువ రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు ఉంటుందన్నారు. విషయం తెలుసుకున్న నెల్లికుదురు మండల ఎస్సై రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ఆలయాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కలప పట్టివేత

పస్రా,(గోవిందరావుపేట),న్యూస్‌టుడే: గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ సమీపంలో ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ. 1.50 లక్షల విలువ చేసే టేకు కలపను మేడారం అటవీక్షేత్రాధికారి అల్లం గౌతమ్ ఆధ్వర్యంలోని అటవీశాఖ సిబ్బంది స్వాధీనం చేసుకొన్నారు. వాహనాన్ని బుధవారం ఉదయం పస్రా అటవీక్షేత్ర కార్యాలయానికి తరలించారు. గౌతమ్ మాట్లాడుతూ, విశ్వసనీయ సమాచారం రావడంతో పస్రా -నార్లాపూర్ మార్గంలో తమ సిబ్బంది సహాయంతో రాత్రి వేళ కాపు కాసి టేకు కలపను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నామని చెప్పారు. తమను దూరం నుంచి పసిగట్టిన స్మగ్లర్లు వాహనం విడిచి పారిపోయారని ఆయన తెలిపారు. వాహనంలో చత్తీస్‌గఢ్‌కు చెందిన 24 టేకు దుంగలున్నాయని ఆయన చెప్పారు. బీట్ అధికారి ప్రభాకర్‌తో పాటు మేడారం బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారని ఆయన చెప్పారు.

క్రేన్ ఢీకొని ఒకరి దుర్మరణం


మృతుడు రవినాయక్

మరిపెడ, న్యూస్‌టుడే: మరిపెడ కార్గిల్ కూడలిలో మిషన్ భగీరథ పనులకు వెళుతున్న ఓ క్రేన్ ఢీకొన్న ప్రమాదంలో పాదచారుడు మృతిచెందాడు. మరిపెడ వలయాధికారి శ్రీనివాస్‌నాయక్, ఎస్సై లావుడ్యా నరేష్, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఎల్లంపేట శివారు లక్ష్మాతండాకు చెందిన ఆటో డ్రైవర్ గుగులోత్ రవినాయక్ (35) తన ఆటోను కార్గిల్ కూడలిలో రోడ్డు పక్కన పెట్టి రోడ్డు దాటుతున్న క్రమంలో అటుగా వస్తున్న క్రేన్ ప్రమాదవశాత్తు ఢీకొంది. ఆయన తలకు బలమైన గాయమవగా, వెంటనే స్థానికులు ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యాధికారి నిర్ధారించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గుత్తేదారుతో పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోన్‌లో మాట్లాడగా వైజాగ్ నుంచి గుత్తేదారు బయలు దేరాడని, కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని శాసనసభ్యుడు రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయసంస్థ ఛైర్మన్ గుడిపుడి నవీన్, తెరాస నాయకులు మహేందర్‌రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

పదోన్నతి లేకుండానే

ఉద్యోగ విరమణ

27 ఏళ్లు సర్వీసు పూర్తి చేసినా అదే కొలువు

పోలీసు శాఖలో ఇదీ కానిస్టేబుళ్ల దయనీయం

న్యూస్‌టుడే, వరంగల్ క్రైం

ప్రభుత్వశాఖలో ఉద్యోగం పొందిన తరువాత ప్రతి ఆరు సంత్సరాలకోసారి పదోన్నతి, ఇంక్రిమెంట్లను ప్రభుత్వం కల్పిస్తూ ఉద్యోగులను ప్రోత్సహిస్తుంది. అందుకు భిన్నంగా పోలీసు శాఖలో ఎటువంటి పదోన్నతి చూడకుండానే కానిస్టేబుళ్లు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 100 మంది పోలీసులు 27ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఆగస్టు 30న 28వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నారు. ఇప్పటి వరకు వీరు ఒక్క పదోన్నతి కూడా పొందని పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 750 మంది వరకు ఇలా పదోన్నతి చూడని వారున్నారు. కొంతమంది పదవీ విరమణ పొందిన వారు కూడా ఉన్నారు. 1990లో పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరినా పదోన్నతిపై ఎవరికీ చెప్పుకోలేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. కొంతమంది కానిస్టేబుళ్ల కుమారులు కూడా పనిచేస్తుండటంతో తండ్రీ, కొడుకులు ఒకే ఉద్యోగం చేయడం ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొంది.



పదోన్నతి ఎందుకు నిలిచింది

పోలీస్ శాఖలో ఉద్యోగంలో చేరిన సమయంలో సివిల్, ఏఆర్ విభాగాలలో కానిస్టేబుళ్ల నియమాకాలు వేరువేరుగా ఉంటాయి. ఉద్యోగం పొందిన తరువాత ఏఆర్ నుంచి సివిల్ విభాగానికి కానిస్టేబుళ్లు బదిలీ చేయించుకుంటారు. ఇలా బదిలీ చేయించుకోవడం వలన ఏఆర్ సిబ్బంది సీనియారిటీని ఎక్కడ నుంచి పరిగణలోకి తీసుకోవాలనే విషయంపై స్పష్టత లేకపోవడం వలన సివిల్‌లో పనిచేస్తున్నా హెడ్‌కానిస్టేబుళ్లగా పదోన్నతి దక్కటం లేదు. ఆరు సంవత్సరాల క్రితం వీరు హెడ్‌కానిస్టేబుళ్లుగా శిక్షణ పొందాల్సి ఉన్నప్పటికీ పోలీసు ఉన్నతాధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఏడాది క్రితం శిక్షణకు బయలుదేరి వెళ్లే సమయంలో డీజీపీ కార్యాలయం నుంచి పంపించ వద్దని ఆదేశాలు రావడంతో బస్సులో ఎక్కిన వారు తిరిగి వారి పోలీసుస్టేషన్లకు చేరుకున్నారు. వచ్చినట్లు వచ్చిన పదోన్నతి రాకపోవడంతో చాలా మంది కానిస్టేబుళ్లు ఉద్యోగంపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేక పోతున్నారు. వీరితో ఉద్యోగంలో చేరిన వారు రెవెన్యూ శాఖలో ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీవోలుగా పనిచేస్తున్నారు.

సహకరించని శరీరం

పోలీసుశాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేది కానిస్టేబుళ్లు మాత్రమే. మొత్తం 27ఏళ్లు సర్వీస్ పూర్తి చేసిన వారిలో 50 సంత్సరాలు దాటిన వారు ఎక్కువగా ఉన్నారు. వీరు కొత్తగా నియమాకమైన వారితో విధులు నిర్వర్తించాలంటే వారి శరీరాలు సహకరించడం లేదు. ఇప్పటికే పలువురు అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. కొంతమంది తీవ్రమైన అనారోగ్యం బారిన పడి దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నారు. చేసేది లేక పలువురు సెలవులపై వెళుతున్నారు.

నిరసనకు సిద్ధం

పరిస్థితి ఇలానే ఉంటే కొన్ని రోజుల తరువాత కానిస్టేబుళ్లు ఆందోళన బాట పట్టే అవకాశం ఉంది. ఈమేరకు ఇటీవల కొంతమంది కానిస్టేబుల్స్ దీనిపై న్యాయనిపుణుల సలహాలు, సూచనలను తీసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి డీజీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేయాలని కొంతమంది భావిస్తున్నారు. క్రమశిక్షణ గల విభాగం కావడం వలన ఆచితూచి అడుగు వేస్తున్నారు.

ఆందోళన తప్పదు
– భూపాలపల్లి జిల్లా కానిస్టేబుల్

ప్రస్తుత పరిస్థితులలో ఆందోళన చేస్తేనే ఫలితం ఉంటుంది. ఇప్పటికే ఇన్ని సంత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్నా పదోన్నతి లేక చేసే ఉద్యోగం సైతం చెప్పుకోలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితి ఎవరికీ ఉండకూడదు. ఉన్నతాధికారులు తగిన పరిష్కారం చూపించాలి. లేదంటే ఐక్యంగా ఉద్యమిస్తాం.

ఉద్యోగం చేసినా ఫలితం లేదు
– మహబూబాద్ జిల్లా కానిస్టేబుల్ ఆవేదన

ప్రభుత్వ ఉద్యోగం చేసినా ఫలితం లేదు. ఏ ప్రభుత్వ శాఖలో లేని అన్యాయం పోలీసు శాఖలో ఉంది. ఇంత సర్వీసు పూర్తి చేసినప్పటికీ పదోన్నతి లేకపోవడంతో మానసిక వేదన అనుభవించాల్సి వస్తుంది. కనీసం చివరి వరకైన పదోన్నతులు వచ్చే అవకాశం కల్పించాలి

చెప్పుకోలేని పరిస్థితి
– కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్

పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా 27 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాను. స్నేహితులు, బంధువులు పదోన్నతి వచ్చిందా అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితి ఉంది. చిన్న సాంకేతిక సమస్యతో ఇలా ఇబ్బందులు పడుతున్నాం. ఉన్నతధికారులు దీనిపై దృష్టి పెడితే సమస్యను సలువుగా పరిష్కరించవచ్చును.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు మండలంలోని తీగలవేణి శివారు బాల్యానాయక్ తండాకు చెందిన ధరావత్ రెడ్యా (45) అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు కేసునమోదు చేశామని ఎస్సై రామారావు తెలిపారు. బాల్యానాయక్ తండాకు చెందిన రెడ్యా, కేసముద్రంనకు చెందిన కమ్లతో 25 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి నలుగురు సంతానం. మద్యం తాగుతూ రెడ్యా వేధిస్తుండటంతో 12 సంవత్సరాల క్రితం కమ్ల భర్తను వదిలి వెళ్లిపోయింది. అప్పటినుంచి ఇంటికి రాకుండా వెళ్లిన రెడ్యా ఈనెల 22న అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో చేరాడు. ఈనెల 24న చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచిన వైద్యులు గూడూరు పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. తండాలో ఉంటున్న రెడ్యా తమ్ముడు వీరన్నకు సమాచారం ఇచ్చారు. బంధువులు, గ్రామస్థులు స్పందించకపోవడంతో బుధవారం సర్పంచి బొమ్మగాని కళమ్మ సత్యం, ఎంపీటీసీ సభ్యుడు ఈర్యానాయక్ స్పందించి ఎంజీఎం ఆసుపత్రిలోని మృతదేహాన్ని తీసుకెళ్లి అంతక్రియలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అబ్బాయిపాలెం(మరిపెడ), న్యూస్‌టుడే: అబ్బాయిపాలెం గ్రామ శివారు దారావత్ తండా వద్ద జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. మరిపెడ నుంచి మహబూబాబాద్ వైపు వెళుతున్న ద్విచక్రవాహనం పాదచారుడిని ఢీకొట్టింది. ప్రమాదంలో పాదచారుడు బాణోతు దాన్యాతో పాటు, ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వీరయ్య, ఇద్దులుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

బాలుడి వైద్య ఖర్చులకు రూ.80 వేల చెక్కు అందజేత


బాలుడితో మాట్లాడుతున్న ఆర్జేడీ రాములు

దంతాలపల్లి, న్యూస్‌టుడే: దంతాలపల్లి రెండో అంగన్‌వాడీ కేంద్రంలో పాలు మీదపడి తీవ్రంగా గాయపడిన బాలుడు సోమారపు ప్రణిత్‌తేజ్ వైద్య ఖర్చులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80 వేల చెక్కును ఆర్జేడీ రాములు, జిల్లా మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా బుధవారం ఆస్పత్రి యాజమాన్యానికి అందజేశారు. హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని వీరు పరామర్శించారు. బాలుడి ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్వర్ణలతలెనీనా 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు బాలుడి చికిత్స కోసం రూ.80 వేల చెక్కును ఆస్పత్రి వైద్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు. బాలుడికి మెరుగైన వైద్య సేవలు అందేలా ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో పర్యవేక్షించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

సులభతర వాణిజ్యం

పౌరసేవలకు నిర్దిష్టమైన గడువు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సంచాలకురాలు

గ్రేటర్ వరంగల్‌లో సేవలు అస్తవ్యస్తం



తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ టీఎస్ ఐపాస్ పద్ధతి అమలు చేసేందుకు నిర్ణయించింది. సులభతర వాణిజ్యంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని నగర పాలక, పురపాలక సంస్థల్లో వివిధ అనుమతులకు నిర్దేశిత గడువును తగ్గించింది. టీఎస్‌పాస్‌లో భాగంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. కొత్తగా జారీ చేస్తున్న సిటిజన్ ఛార్టర్‌ను కచ్చితంగా అమలు పర్చాలి. పౌరసేవల్లో జాప్యం చేయొద్దు. గడువు దాటితే సంబంధిత అధికారులు, ఉద్యోగుల నుంచి జరిమానా వసూలు చేయాల్సిందే.

– టీకే.శ్రీదేవి, రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరపాలక, పురపాలక సంస్థల్లో సులభతర సేవలను అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సూచించింది. రెండు నెలల క్రితం సిటిజన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. సుమారు 15 రకాల సేవలకు ఒకే దగ్గర దరఖాస్తు విధానాన్ని అమలు చేస్తోంది. తాజాగా టీఎస్‌ఐపాస్ విధానం పట్టణాల్లో అమలుకు శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ అనుమతులు, ఆస్తిపన్ను మదింపు, ఆస్తి పేరు మార్పిడి, ట్రేడ్ లైసెన్సులు, ప్రకటనల లైసెన్సుల జారీ, భవనాల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ తదితర సేవలకు నిర్దిష్టమైన కాలపరిమితి ఖరారు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ సీడీఎంఏ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వరంగల్ మహా నగరపాలక సంస్థలో అమలవుతున్న విధానంపై 'న్యూస్‌టుడే' పరిశీలన చేసింది.

అధికారుల సమీక్ష లేకనే: వరంగల్ మహా నగర పాలక సంస్థ పౌరసేవలన్నీ ఇ-ఆఫీస్ పద్ధతి ద్వారా అమలవుతున్నాయి. ఆధునిక సేవలందుబాటులోకి వచ్చినా సిటిజన్ ఛార్టర్ అమల సరిగా లేదనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. దీనిపై ఉన్నతాధికారుల సమీక్షల్లేవు. కాశీబుగ్గ, కాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో పౌరసేవలు మరింత జాప్యం అవుతున్నాయి. ఆస్తిపన్ను మదింపు, పేరుమార్పిడి, ట్రేడ్‌లైసెన్సులు, నల్లా కనెక్షన్లు నిర్ణీత గడువులోపు పరిష్కారం కావడం లేదని నగర ప్రజలు వాపోతున్నారు. దస్త్రాలన్నీ ఉపకమిషనర్ల స్థాయిలోనే పరిష్కారం చేసేందుకు అధికారం ఇచ్చారు. కిందిస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు కావాలని నివేదికలు, దస్త్రాలు పంపించడం లేదు. నెలల తరబడి దస్త్రాలు పెండింగ్‌లో పెడుతున్నారు.

భవన నిర్మాణ అనుమతులు

గడువు ఇలా: కొత్త భవన నిర్మాణ అనుమతులు, వివిధ దశల్లో తనిఖీలు 48 గంటల్లో పూర్తి చేయాలి. వెంటనే ఆన్‌లైనులో అప్‌లోడు చేయాలి. అధికారులు నివేదిక 7 రోజుల్లో పూర్తి చేయాలి. మొత్తానికి 15 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి.

గ్రేటర్‌లో పనితీరు: గతేడాది జూన్ నెల నుంచి ఆన్‌లైను బిల్డింగ్ అప్లికేషన్ విధానం అమల్లోకి వచ్చింది. డీటీసీపీ కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తులను నెలల తరబడి తొక్కి పెడుతున్నారు. అనుమతులు రావడానికి కనీసం 4 నెలల సమయం పడుతుంది.

బడా భవనాల ఆక్యుపెన్సీ పత్రాల జారీ ఏడు రోజుల్లో పూర్తి చేయాలి. వాస్తవంగా పరిశీలిస్తే 2 నుంచి 3 నెలల సమయం పడుతుంది.

ఆస్తిపన్ను మదింపు

గడువు ఇలా: ఆస్తిపన్ను మదింపు, ఖాళీ స్థలాలకు పన్ను మదింపును 15 రోజుల్లో పూర్తి చేయాలి.

గ్రేటర్‌లో..: కొత్త ఇంటినెంబర్ల కేటాయింపులో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది. కొత్తగా భవనాలకు ఆస్తి పన్ను మదింపు చేయడానికి 2 నెలల సమయం పడుతుంది. పన్నుల విభాగంలో అంతులేని జాప్యం జరుగుతుంది. ఇక ఖాళీ స్థలాలకు ఇంటినెంబర్లు ఇవ్వడానికి నానా విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారు.

ఆస్తిపేరు మార్పిడి గడువు ఇలా: గతేడాది నుంచి ఆన్‌లైన్ మ్యుటేషన్ పద్ధతి అమలవుతోంది. 15 రోజుల వ్యవధిలో ఆస్తులు, ఖాళీ స్థలాల పేరుమార్పిడి పూర్తి చేయాలి.

గ్రేటర్‌లో పనితీరు ఇలా..: ఆస్తులు, స్థలాల రిజిస్ట్రేషన్ల సమయంలోనే గ్రేటర్‌కు పన్ను చెల్లిస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే డేటా ప్రకారం మ్యుటేషన్ పూర్తి చేయాలి. అయితే ఈ విధానం అమలు కావడం లేదు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా అంతర్జాలం ద్వారా వస్తున్న డేటాను సకాలంలో డౌన్‌లోడ్ చేయడం లేదు. కావాలని జాప్యం చేస్తున్నారు. 2 నుంచి 3 నెలల సమయం పడుతుంది.

ట్రేడ్ లైసెన్సుల జారీ

గడువు ఇలా: ట్రేడ్ లైసెన్సులు జారీ 15 రోజుల్లో పూర్తి చేయాలి.

గ్రేటర్‌లో పనితీరు..: వరంగల్ మహా నగరంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి విధిగా ట్రేడ్ లైసెన్సులు పొందాలి. ఆన్‌లైను విధానం అమల్లో ఉంది. అయితే వ్యాపారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్షన్ క్లర్క్‌లు సకాలంలో పరిష్కారం చూపడం లేదు. డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి.

ప్రకటనల లైసెన్సులు: వరంగల్ మహా నగరంలో ప్రకటన లైసెన్సులను 15 రోజుల్లో ఇవ్వాలి.

గ్రేటర్‌లో పనితీరు: హోర్డింగ్‌లు, ఇతర ప్రకటనల అనుమతులను టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు కావాలని ఆలస్యం చేస్తున్నారు.

లోపాలను అధిగమిస్తే ఉజ్వల భవిష్యత్తు

న్యాక్ పీర్ కమిటీ ఛైర్మన్ ఆచార్య గౌతమ్



ప్రసంగిస్తున్న గౌతమ్

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: గ్రామీణ విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతూ వెకబడిన ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయం ఉన్నత విద్యావ్యాప్తికి ఎనలేని కృషిచేస్తుందని న్యాక్ పీర్‌కమిటి ఛైర్మన్, మధ్యప్రదేశ్‌లోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్‌సీ.గౌతమ్ అన్నారు. కేయూలో న్యాక్ బృందం పర్యటన బుధవారం సాయంత్రం ముగిసింది. కేయూ అభివృద్ధిపై, లోపాలపై రూపొందించిన నివేదికను ఉపకులపతికి అందజేశారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ఆచార్య ఆర్.సాయన్న అధ్యక్షతన సెనెట్ హాల్లో అధ్యాపకులు, ఉద్యోగులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ మాట్లాడారు. కొన్ని లోపాలు ఉన్నాయని, వాటి అధిగమిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది కృషిని ఆయన కొనియాడారు. యూజీసీ నుంచి కేయూకు అధిక నిధులు ఇవ్వాలని సూచిస్తామని స్పష్టం చేశారు. న్యాక్ బృందం సభ్యులు ఆచార్య గౌతమ్ సన్యాల్, డాక్టర్ కన్హయ్యఅహుజా, డాక్టర్ ఏవీ.సింగ్‌మద్నావత్, ఆచార్య హెచ్‌సీ.పాండే, ఆచార్య సంజీవ్‌పూరి, ఆచార్య వైకే.గుప్తా పాల్గొన్నారు. అనంతరం న్యాక్ బృందాన్ని కేయూ అధికారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.కృష్ణమాచారి, ఆచార్య గోపీకృష్ణ, అధ్యాపకులు, శాఖాధిపతులు, డీన్స్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పీజీ ధ్రువీకరణ పత్రాల పరిశీలన

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ, శాతవాహన విశ్వవిద్యాలయాల్లో పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం రెండో దఫా ధ్రువపత్రాల పరిశీలన బుధవారం జరిగింది. వీరందరు కళాశాలల, కోర్సుల ఎంపికల కోసం వచ్చేనెల 3లోగా వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చునని కేయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య వడ్డే రవీందర్, సంయుక్త సంచాలకులు డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ టి.రాజకొమురయ్యలు తెలిపారు.

కేయూలో అధ్యాపకుల భర్తీకి పచ్చజెండా

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్‌ఆర్ ఆచార్య ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని బుధవారం కేయూ ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ విషయమై మంత్రివర్గ సమావేశంలో చర్చించిన సీఎం కేసీఆర్ దశలవారీకి భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది జూన్‌లో పోస్టులను కేటాయించారు. కేయూలో 136 ఉద్యోగాల భర్తీకి అనుమతి వచ్చింది. మూడు నెలల తరువాత అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వులు వెలువడడంతో కేయూలో సంతోషం నెలకొంది. ప్రభుత్వం 125 సహాయ ఆచార్యులు, 11 సహ ఆచార్యుల ఉద్యోగాలను భర్తీ చేసుకోవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటిని ఎలా భర్తీచేయాలి? మార్గదర్శకాలు ఎలా ఉంటాయో ఉత్తర్వుల్లో లేవు. అవి వచ్చిన తర్వాత భర్తీ ప్రక్రియ మొదలవుతుంది. ఈలోగా కేయూలోని ఏ విభాగానికి ఎన్ని పోస్టులు కేటాయించాలి? రూల్‌ఆఫ్ రిజర్వేషన్లు రూపొందించడంపై కసరత్తు చేస్తారు.

ట్రైబ్యునల్‌కు వెళ్లిన డీసీసీబీ పాలకవర్గం

నేడు హాజరుకావాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గం కోఆపరేటివ్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. సహకార చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వం పాలకవర్గాన్ని రద్దు చేసిందని విన్నవించింది. తప్పుడు ఆరోపణలతో తమపై ఫిర్యాదు చేస్తే కక్ష సాధింపు చర్యగా డీసీసీబీ పాలకవర్గాన్ని రద్దు చేసి తమకు అన్యాయం చేసిందని ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు ట్రైబ్యునల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం ట్రైబ్యునల్ ముందు హాజరుకావాలని రాష్ట్రసహకార కమిషనర్ వీరబ్రహ్మయ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి అంజయ్య, జిల్లా సహకారశాఖ అధికారి కర్ణాకర్ తదితర అధికారులకు ఆదేశించింది.

Junior Inter STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. ***Periplaneta americana*** **(Cockroach)**

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

ప్రతిభ

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.


హాయ్‌! బుజ్జీ!!


జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?





పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పుక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్‌ అవిన్‌. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్‌ లాడెర్‌డేల్‌.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్‌ టెలివిజన్‌ నెట్‌వర్క్‌'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్‌ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్‌... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్‌ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్‌ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్‌-డాగ్‌ వజ్‌ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్‌' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్‌ టీవీ, అమెజాన్‌ ఫైర్‌ టీవీ స్టిక్‌, సామ్‌సంగ్‌ స్మార్ట్‌ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– **డి. శ్రీలత,** హైదరాబాద్‌

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


– **మా.శ్రీ. రాజు,** పాల్వంచ



తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

– **ఆర్‌. శ్యామల,** హైదరాబాద్‌

దారేది?



సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద



ప్రశ్న : హరికేన్‌, టైఫూన్‌, సైక్లోన్‌, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?

– *టి. రజని, దేవరపల్లి*

హరికేన్‌, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరీత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్‌. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్‌, వరంగల్‌; ఎడిటర్‌, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్‌, అబ్దుల్లాపూర్‌మెట్‌ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరి మృతి

చర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎదురు గుట్టల వద్ద బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. భూపాలపల్లి జిల్లా వెంకటాపురం నుంచి భద్రాచలం వైపుగా వస్తున్న ఆర్టీసీ బస్సు.. చర్ల నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూరవీడు గ్రామానికి చెందిన కెక్కెం శివ(26), ముక్కర లక్ష్మణరావు(46)లను ఎదురుగుట్టల వద్ద మూల మలుపులో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ద్విచక్ర వాహనంతో సహా శివ, లక్ష్మణరావు బస్సు కిందకు వెళ్లిపోవడంతో వారిద్దరిని కొంతదూరం వరకు బస్సు ఈడ్చుకుంటూ వచ్చింది. ప్రమాదం గురించి తెలుసుకున్న మృతుల బంధువులు అక్కడికి చేరుకొని రక్తపు మడుగులో పడిపోయిన మృతదేహాల వద్ద గుండెలు అవిసేలా రోదిస్తున్నారు. సూరవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక కార్మికుడిగా పని చేస్తున్న శివకు భార్య, చిన్నపాప ఉన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన లక్ష్మణరావుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. అనుకోని ప్రమాదంలో పెద్దదిక్కయిన వారు ఇలా మృతి చెందడంతో బాధిత కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి. సంఘటన జరిగిన ప్రాంతానికి చర్ల ఎస్సై టి.సత్యనారాయణ, ఏఎస్సై వెంకటేశ్వరరావు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను పంచనామా నిమిత్తం చర్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రక్తపు మడుగులో పడిపోయిన మృతదేహాలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లూ మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందో బ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందో బ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: **మధురిమలు,** 7-00: **సన్‌రైజ్ సినిమా: మిస్ 420** (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: **మార్నింగ్ షో: రాధా కల్యాణం** (రాధిక, చంద్రమోహన్), **మధ్యాహ్నం:** 1-00: **మాట్నీ: పోకిరి రాజా** (వెంకటేశ్, రోజా), **సాయంత్రం:** 4-00: **ఈవినింగ్ షో: ఖబడ్దార్** (సాయికుమార్, భావన), **రాత్రి:** 7-00: **ఫస్ట్ షో: బుద్ధిమంతుడు** (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...**

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) –** డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) –** లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ –** పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్ –** చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

రైతేరాజు

పత్తిలో తెగుళ్ల నివారణ

మన రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న పంట పత్తి. దిగుబడులను ప్రభావితం చేసే చీడపీడలను సకాలంలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటిస్తేనే ఆశించిన లాభాలు వస్తాయని నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకుడు తోట శ్రీనివాసరావు తెలిపారు.

బ్యాక్టీరియా నల్లమచ్చల తెగులు: ఈ తెగులు మొక్క వివిధ దశలలో వివిధ రూపాలలో కన్పిస్తుంది. ముందుగా ఆకులపై కోణాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఈనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతి ఎక్కువైతే కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారి ఎండిపోతాయి. దీన్నే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. ఈ తెగులు పూలకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వం చెందకుండానే పండి రాలిపోతాయి.

నివారణ చర్యలు: తెగులు సోకిన మొక్కల భాగాలను తీసి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3, 4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీటర్ల నీటికి పౌషామైసిన్ లేదా ప్లాంటామైసిన్ 1 గ్రా. కాపరాక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారి చేయాలి.



ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు అన్ని దశల్లో కనపడుతుంది. అర్ధంతరంగా మొక్క ఎండిపోవడం ఈ తెగులు లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు సోకిన మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. మొక్కలోని అన్ని భాగాలు పైనుంచి కిందకు వాడిపోయి వేలాడుతూ ఉంటాయి. తెగులు సోకిన మొక్కలను తేలికగా పీకేయవచ్చు. ఎదిగిన మొక్కలు వాడిపోయి పసుపుబారి రాలిపోతాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి పాటించాలి. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపరాక్సిక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సిఫార్సు మేరకు పొటాష్ ఎరువులు వేయాలి.

వడలు తెగులు: ఈ తెగులు పత్తి అన్ని దశల్లో కన్పిస్తుంది. ఎదిగిన మొక్కలలో పుష్పించే దశలో ఈ తెగులు ఎక్కువగా ఉంటుంది. తెగులు సోకిన మొక్కలు ఆకులు వాడిపోయి, ఈనెల మధ్య భాగం పసుపురంగుకు మారుతుంది. ఆ తర్వాత ఎర్రబారుతుంది. కాండాన్ని చీల్చి చూస్తే నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి చేయాలి. తెగులు సోకిన మొక్కలను పీకేయాలి. సిఫారసు చేసిన మోతాదులో పొటాష్ ఎరువులను వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిడితో విత్తనశుద్ధి చేయాలి. కాపరాక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ తడపాలి.

– న్యూస్‌టుడే, ఖానాపురం

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతులోపం కనపడుతోంది. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపం ఉంటుంది. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకులోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2,3 సార్లు పిచికారీ చేయాలి.



గుట్టుగా.. గుట్టలుగా..!



న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్(శివనగర్)

రైళ్లలో అక్రమంగా సాగుతున్న నిషేధిత గంజాయి రవాణా పోలీసులనే ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల వరసగా నిర్వహించిన తనిఖీల్లో రైళ్లలో గుట్టలు గుట్టలగా లభిస్తున్న గంజాయి కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న అక్రమ దందాకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్, బరంపుర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ సరిహద్దు గిరిజన ప్రాంతాల నుంచి గంజాయి రవాణా గుట్టుగా సాగుతోంది. స్థానికంగా పోలీసు నిఘా ఎక్కువగా లేకపోవడం వల్ల రెండు రాష్ట్రాలు దాటి వస్తోంది. గంజాయి రవాణాను రాష్ట్రంలోని వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లలో తప్ప రాష్ట్రం దాటిన తర్వాత అడ్డుకునేవారు కరవయ్యారు. ఒక్క ఆగస్టు మాసంలోనే వరంగల్, కాజీపేట స్టేషన్లలో స్థానిక ప్రభుత్వ రైల్వే పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించి 23 మందిని అరెస్టుచేసి వారి నుంచి 411 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

కోణార్క్, ఎల్‌టీటీ రైళ్లలో ముంబయికి గంజాయి రవాణా

రెండు నెలల్లో 23 మంది అరెస్టు

411 కిలోల స్వాధీనం

ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి ముంబయికి వెళ్లు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గుట్టుగా సాగుతున్న గంజాయి రవాణాను అడ్డుకునేందుకు వరంగల్, కాజీపేట ప్రభుత్వం రైల్వే పోలీసులు ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక ఎస్సై, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉంటారు. వీరు రైల్లో ఎస్కార్టు విధులు నిర్వహించే జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సహకారం తీసుకుంటారు. ఈబృందాలతో పాటు ఎక్సైజ్ శాఖ 25 మందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ విజయవాడలో బయలుదేరితే ఖమ్మం తర్వాత వరంగల్‌లోనే ఆగుతుంది. అది రెండు నిమిషాలకు మించి ఆగనందున ఈ సమయంలో రైలు మొత్తం తనిఖీలు చేయడం వీలుకాదు. లోకమాన్యతిలక్(ఎల్‌టీటీ) ముంబయి ఎక్స్‌ప్రెస్ కూడా విశాఖపట్నం నుంచి వస్తుంది. ఈరైలు విజయవాడలో బయలుదేరితే కాజీపేటలో ఆగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగదు కాబట్టి ఈ రెండు రైళ్లు గంజాయి అక్రమ రవాణాదారులకు అనువుగా ఉన్నాయి. ఈ రెండు రైళ్లు విజయవాడకు తెల్లవారుజామున చేరుకుంటుండటంతో ప్రత్యేకతనిఖీ బృందాలు ముందురోజు రాత్రినే విజయవాడకు చేరుకుంటున్నాయి.

తనిఖీలు ఇలా..

కోణార్క్, ఎల్‌టీటీ రైళ్లలో ఒడిశా రాష్ట్రం నుంచి ముంబయికి వెళ్తున్న ప్రయాణికుల రిజర్వేషన్ జాబితాను సేకరించి వారు ప్రయాణిస్తున్న బోగీల్లో తనిఖీలు చేయడానికి మొదటి ప్రాధాన్యమిస్తారు. అందులో కూడా ఏమీ దొరకకపోతే మధ్యలో జనరల్ బోగీల్లోకి మారి అందులో తనిఖీలు చేస్తారు. ఇలా చేయడం వల్లనే ఇటీవల గంజాయి పెద్దమొత్తంలో లభించినట్లు అధికారులు తెలిపారు. రాత్రినే విజయవాడకు చేరుకున్న ప్రత్యేక బృందాలు రాత్రి కొంతసమయం నిద్రపోయి రైలు రావడానికి ముందే అప్రమత్తమై రవాణాదారులకు ఏమాత్రం అనుమానం రాకుండా సాధారణ వ్యక్తుల మాదిరిగా రైలు ఎక్కుతారు. తెల్లవారుజామున రైలు విజయవాడ నుంచి బయలుదేరుతుంది కాబట్టి రాత్రంతా నిద్రకాసిన వారు కూడా నిద్రలోకి జారుకుంటారు. ఆసమయంలో తనిఖీలు చేయడం వలన అక్రమ గంజాయి రవాణాదారులు దొరికిపోతున్నారు. రైళ్లలోని అన్ని బోగీలను వరంగల్ రైల్వేస్టేషన్ వచ్చేవరకు తనిఖీ చేస్తున్నారు. ఒక్కోసారి అక్రమ రవాణాదారులు తెలివిగా సాధారణ బోగీల్లో ప్రయాణిస్తున్నారు. వారిని పట్టుకునేందుకు రైలు ఖమ్మంలో నిలచిన సమయంలో జనరల్ బోగీల్లోకి మారి అందులోనూ ప్రత్యేక బృంద పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల దొరికిన 8మంది రవాణాదారులు సాధారణ బోగీల్లో ప్రయాణిస్తూ దొరికిపోయారు.



పోలీసులు పట్టుకున్న గంజాయి సంచులు

తక్కువ ధరకు కొనుగోలు..ఎక్కువ ధరకు విక్రయాలు

భువనేశ్వర్, విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో అంతర్‌పంటగా సాగుతున్న గంజాయిని కిలోకు రూ.500 నుంచి రూ.1000 వరకు చెల్లించి తక్కువ ధరకు కొనుగోలు చేసి ముంబయిలో కిలో గంజాయిని రూ.10వేలకు విక్రయిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువగా సంపాదించవచ్చన్న అత్యాశతో చాలా మంది స్మగ్లర్లుగా మారుతున్నారు. ఒడిశాలోని గిరిజన తెగకు చెందినవారితో పాటు ముంబయికి చెందిన మురికివాడల్లోని పేదలు ఈ రవాణాలో పాలుపంచుకుంటున్నారు. ఇటీవల దొరికినవారిలో ముంబయికి చెందిన బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి, ఒడిశాకు చెందిన దర్జీ ఉన్నారు. కూలి పనిచేసుకునే వారు., గృహిణులు ఖాళీగా ఉండేకన్నా రైళ్లలో ముంబయికి వెళ్లి వస్తే రూ.వేలల్లో ఆదాయం వస్తుందన్న ఆశతో ఈవృత్తిలోకి వస్తున్నారు.

వరంగల్‌లో రెండు నెలల్లో దొరికిన గంజాయి (కిలోల్లో)

జులై 25:	24
,, 28:	28
,, 29:	16
ఆగస్టు 8:	126
,, 28:	82
కాజీపేటలో	135



ప్రత్యేక నిఘా పెట్టాం - జూపల్లి వెంకటరత్నం, జీఆర్పీ సీఐ, వరంగల్

రైళ్లలో గంజాయి రవాణను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ప్రతి రోజు తనిఖీలు చేస్తున్నాయి. మునుపటికంటే ఎక్కువగా నిఘా పెట్టాం. రోజూ ఒకే బృందం గాకుండా రోజు వెళ్లిన బృందం మరో వెళ్లకుండా కొత్తవారిని పంపిస్తున్నాం. రైల్వేస్టేషన్‌లోనూ 24గంటలూ మా సిబ్బందిని నిఘా పెట్టాం. ఒక్క గంజాయి కాకుండా మత్తుపదార్థాలు గుట్కా, పాన్‌మసాలా రవాణాను అడ్డుకుంటున్నాం. అక్రమ రవాణా గూర్చి తెలిస్తే ప్రయాణికులు సమాచారం అందించి సహకరించాలి.

సైనిక సీతాకోకచిలుక



రెండు కొమ్ములు, చారడేసి చెవులు.. ఆకట్టుకునే ఆకుపచ్చని రంగుల రెక్కలు, దేహంతో పొట్టేలులా కనిపిస్తున్న ఈ సీతాకోకచిలుక వరంగల్ అర్బన్ జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయం వరండాలోని గోడపై కనిపించింది. దీన్ని ఒలియాండర్ హాక్ మాత్ అని, మరోరకంగా ఆర్మీ గ్రీన్ మాత్ అని పిలుస్తారు. ఇది ఎక్కువగా ఆసియా, ఆఫ్రికా, యూరప్ దేశాల్లో మనుగడ సాగిస్తుంది. పువ్వులోని మకరందమే ప్రధాన ఆహారం. రెక్కలు, వీపుపై వివిధ రంగులతో ఆకట్టుకునే దీన్ని 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది.

– న్యూస్‌టుడే, ఆరేపల్లి



కోటలో 'మిడిల్ క్లాస్ అబ్బాయి' సందడి




కోటలోకి వస్తున్న నిర్మాత, కథానాయకుడు నాని, దిల్ రాజు, సాయిపల్లవి

ఖిలావరంగల్, న్యూస్‌టుడే: చరిత్రాత్మక కాకతీయ కట్టడాలు కలిగిన ఖిలావరంగల్ కోట పరిసరాల్లో బుధవారం 'మిడిల్ క్లాస్ అబ్బాయి' సందడి చేశాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'మిడిల్ క్లాస్ అబ్బాయి' సినిమా చిత్రీకరణను స్థానికంగా పలు ప్రాంతాల్లో తీశారు. మధ్యకోటలోని ఏకశిలగుట్ట, కళాతోరణాల నడుమ శిల్ప కళాఖండాల వద్ద ఓ పాటను తెరకెక్కించారు. కథానాయకుడు నాని, కథానాయిక సాయిపల్లవి పలు స్టెప్పులేశారు. కోటలో సినిమా చిత్రీకరణ జరుగుతుందన్న విషయం తెలిసి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే నిర్వాహకులు ఎవ్వరినీ లోనికి రానీయకుండా అడ్డుకోవడంతో దూరంగా ఉండి చూసేందుకు ఆసక్తిచూపారు. ఈ చిత్రానికి శ్రీరాంవేణు దర్శకత్వం వహిస్తుండగా దిల్‌రాజ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

